ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 16, నవంబర్ 2023 | 16 పేజీలు





## 17న మణుగూరులో రాహుల్ గాంధీ పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 ః

ఈ నెల 17న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మణుగూరులో పర్యటించనున్నారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తొలిసారిగా ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని మణుగూరుకు రాహుల్ గాంధీ రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు పట్టణంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం హాజరుకానున్నారు.

# కారు.. ఖాళీ






- చేజేతులారా సిట్టింగ్ సీటు కోల్పోబోతున్న బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్న నేతలు
- సర్పంచ్, ఎంపిటీసీల మూకుమ్మడి రాజీనామాలు
- నష్ట నివారణ కూడా సాధ్యం కాదంటున్న నేతలు

## ఇల్లందులో ఇక ఏకపక్ష ఫలితమేనా?

ప్రజా సంక్షేమ పథకాలతో పాటు పోడు భూములకు పట్టాలివ్వడం ద్వారా ఇల్లందు ఏజెన్సీలో అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకున్న అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో మాత్రం తప్పటడుగులు వేసింది. స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌పై కాస్తో కూస్తో నియోజకవర్గ ప్రజల్లో మంచి అభిప్రాయమే ఉన్నప్పటికీ కుటుంబ సభ్యుల అగడాలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారి తీశాయి. ఎమ్మెల్యేను మించి షాడోగా వ్యవహరించిన వ్యక్తులు భారీ అక్రమాలకు పాల్పడటం ద్వారా పార్టీని పలుచన చేశారు. భూ కబ్జాలు, మద్యం సిండికేట్‌లు, అన్యాయమన్న వారిపై భౌతిక దాడులు, అక్రమ కేసులు వెరసి సొంత పార్టీ నేతలే ఈ ఆగడాలను భరించలేకపోయారు.

**ఇల్లందు, ప్రభాతవార్త :** అధికార బీఆర్ఎస్ పార్టీ చేజేతులా ఇల్లందు సిట్టింగ్ సీటును కోల్పోబోతోంది. అధిష్టానం స్వయంకృతాపరాధంతో స్వంత పార్టీ నేతలనే దూరం చేసుకుంది. అభ్యర్థి మార్పు కోరుతూ యావత్ పార్టీ నేతలు ముక్త కంఠంతో మొత్తుకున్నా వినిపించుకోని తీరు ఇల్లందులో ఆ పార్టీని ఓటమి దిశగా నెట్టివేసింది. ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌తో పాటుగా పలువురు కౌన్సిలర్లు, నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు రోజుకొకరు పార్టీని వీడుతుండటంతో ఇల్లందు నియోజకవర్గంలో కారు ఖాళీ అవుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

2వ పేజీలో...



## సీ విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

ఎన్నికల ఉల్లంఘన మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతీ ఒక్కరూ సీ విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగం, ఓటరు స్లిప్పులు పంపిణీ, సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

9వ పేజీలో...



16వ పేజీలో...

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

## అదనపు జిల్లా జడ్జి నీరజకు సన్మానం



6లో...



2లో..

## కీలక దశకు ఎన్నికల ప్రక్రియ

**విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు**

# కారు ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

ఎలాగోలా ఐదేండ్ల పాటు ఈ ఆగడాలను భరించిన పార్టీ నేతలు అభ్యర్థి మార్పుతో తమకు విముక్తి కలుగుతుందని భావించారు. అయితే తిరిగి సిట్టింగ్‌లకే సీట్లు ఇవ్వడానికి నిర్ణయించిన బీఆర్ఎస్ అధిష్ఠానం ఇల్లందులో సైతం హరిప్రియ నాయక్‌నే తిరిగి అభ్యర్థిగా నియమించింది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నేతల్లో, కేడర్లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అభ్యర్థిని మార్చకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటే పలువురు ముఖ్య నేతలు బాహాటంగా తేల్చి చెప్పడంతో ఇల్లందు ఇంచార్జ్‌గా ఉన్న వద్దిరాజు రవిచంద్ర అసంతృప్తులను బుజ్జగించడానికి తన వంతు కృషి చేశారు. అసంతృప్తిగా ఉన్న నేతలందరినీ హైదరాబాద్ తీసుకెళ్లి మంత్రి హరీష్‌రావుతో కూడా మాట్లాడించారు. హరీష్‌రావుతో జరిగిన సమావేశంలో సైతం ఎమ్మెల్యే భర్త ఆగడాలపై పలువురు నేతలు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో అధిష్టానం తమ ఆవేదనను పరిగణంలోకి తీసుకోవడం ద్వారా అభ్యర్థిని మారుస్తారని అందరూ భావించగా అధిష్టానం మాత్రం కేవలం మందలింపుతోనే సరిపెట్టుకుంది. దీంతో ఇక ఆ పార్టీలో ఇమడలేమని నిర్ణయించుకున్న నేతలు వరుసగా బీఆర్ఎస్‌కు రాజీనామాలు సమర్పించుకుంటూ వస్తున్నారు. ప్రధానంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుతో పాటు మరో ముగ్గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అదే దారిలో బయ్యారానికి చెందిన సీనియర్ నాయకులు మూల మధుకర్‌రెడ్డి సైతం బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇలా ఇల్లందు పట్టణం నుండి ఆరంభమైన రాజీనామాల పర్వం క్రమేపి పల్లెలకు కూడా పాకింది. ఫలితంగా పదుల సంఖ్యలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కారు దిగి పోయారు.ఎన్నికల నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధిష్టానం స్వయంకృతాపరాధం ఫలితంగా సంభవించిన పరిణామాలు కావడంతో పార్టీ నేతలు జరుగుతున్న నష్టాన్ని చూస్తూ కూడా మౌనంగానే ఉండిపోయారు. నష్ట నివారణకు కూడా ఆ పార్టీ వైపు నుండి ఎటువంటి చర్యలూ లేకపోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు పెరిగిపోతున్నాయి. దీంతో కళ్ళ ముందే కారు ఖాళీ అవుతున్నా చేసేదేమీ లేక స్థానిక నేతలు చేష్టలుడిగి చూడాల్సిన పరిస్థితి దాపురించింది.



## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నాగారం 15 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేలు ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కీలక దశకు ఎన్నికల ప్రక్రియ

ఖమ్మం,నవంబర్ 15, ప్రభాతవార్త :

ఎన్నికలలో కీలకదశకు చేరకు న్నట్లు విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సమర్థవంతంగా నిర్వర్తిం చాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెబ్ కాస్టింగ్, ఓటరు స్లిప్పులు పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పనపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పంచాయితీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులతో, జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. జిల్లాకు ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు చేరుకున్నట్లు వారు పర్యవేక్షణ చేపడుతున్నట్లు నివేదికలు సమర్పణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా పోలింగ్ కేంద్రాల ప్రహరి గోడలకు పెయింటింగ్‌లు వేయాలని, ప్రహరి లేనిచోట, వెంటనే నిర్మాణం చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా భావించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్‌లో భాగంగా పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు సమయంలో సంబంధిత సెక్టోరల్ అధికారి ఉండి, పోలింగ్ కేంద్రం లోకేషన్ బట్టి కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లతో పాటు, 190క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో బయట వైపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు



ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ చేసి కేటాయించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పవర్ సప్లయ్, రన్నింగ్ వాటర్, సదుపాయాలు ఉండాలన్నారు. గురువారం ఏనుండి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ ప్రారంభించి ఈ నెల 20లోగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ సమాచార స్లిప్పులు సంబందిత ఓటర్లకు మాత్రమే అందజేయాలని, ఇతరులకు ఇవ్వకూడదన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల జాబితా పార్టీల నుండి తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పు పంపిణీతో పాటు సి విజిల్ యాప్‌కు సంబంధించిన పోస్టర్, ఓటర్ గైడ్ అందజేయాలన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, లోకేషన్ మారిన కేంద్రాల విషయమై ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కిట్ అందజేస్తామని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏఎన్ఎం, ఆశాలను అత్యవసర మందులతో సిద్ధంగా ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది 2వ ర్యాండమైజేషన్ పూర్తి అయినట్లు నియోజకవర్గాలకు టీముల ఏర్పాటు జరిగినట్లు ఆయన తెలిపారు. 21,22,23వ తేదీలలో 2వ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఒకే లోకేషన్‌లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో మహిళా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ పిదప, గుర్తుల కేటాయింపు చేసి రాజకీయ పార్టీలతో ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సమావేశం నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల కొరకు పెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి రిజర్వ్ పీవో, ఏపీవోలను కేటాయించాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ విషయమై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫారం 12డి రిజెక్ట్ చేస్తే అట్టి విషయాన్ని అభ్యర్థికి తెలపాలన్నారు. సెక్టోరల్ అధికారులు హోమ్ ఓటింగ్ పై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీలలో ఈవిఎం కమీషనింగ్ పోల్ డే, పోల్ డే మరుసటి రోజు అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జడ్పీ సీఈవో అప్పారావు, ఎస్ఇ చంద్రమౌళి, సీపీఓ ఏ శ్రీనివాస్, ఎస్ఇ ట్రాన్స్‌కో సురేందర్, డీఆర్డీవో విద్యాచందన, డీఈవో సోమశేఖరశర్మ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, స్వీప్ నోడల్ అధికారి కె శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్‌గోపాల్, మీనన్, సత్యనారాయణ, రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల్లో తనిఖీ పకడ్బందీగా చేయాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు




సూర్యాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త:

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టులలో మరింత నిఘా పెంచాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు సంబంధిత కమిటీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారం చేయడం జరుగుతుందని సంబంధిత బృందాలు నిఘా మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బ్యాంక్‌లలో జరిగే లావాదేవీలు అలాగే డిజిటల్ లావాదేవీలపై గట్టి నిఘా ఉంచి లావాదేవాల రోజువారి వివరాలు అందించాలని సూచించారు. గృహోపకరణాలు, వస్త్ర దుకాణాలు గోదాములల్లో తనిఖీలు ఎక్కువ చేస్తూ స్టాక్‌ను పరిశీలించాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీములు నిఘా ఉధృతం చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

## అభ్యర్థులు ఖర్చులు నమోదు చేసుకోవాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు




దేవరకొండ, 15నవంబర్, ప్రభాతవార్త : నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటినుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు తమతమ ఖర్చుల వివరాలను నమోదు చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి దేవరకొండనందు నేడు ఉదయం 11గంటలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

# 21వ తేదీలోపు హోటల్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయాలి

భువనగిరి ప్రభాతవార్త: 21వ తేదీలోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన జూమ్ మీటింగ్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, ఎఆర్ఓలు, సెక్టార్ అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో ఓటరు స్లిప్స్ పంపిణీ, వెబ్ కాస్టింగ్, సి-విజిల్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ రేపటి నుండి 21వ తేదీలోపు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తికి అందేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఏరోజు ఎక్కడ ఎలా స్లిప్స్ పంపిణీ చేసేది వివరాలు తెలియజేయాలని వారికి తెలుపాలని, స్లిప్స్‌తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్‌పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతిరోజూ పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారిగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు రిటర్నింగ్ అధికారికి అందజేయాలని సూచించారు. ఓటరు స్లిప్స్ పంపిణీ ప్రకారం ఏఎస్‌డి లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ సందర్శించినప్పుడు ఓటరు స్లిప్స్ పంపిణీపై పూర్తి సమాచారం తెలిపేలా మీ కార్యాచరణ ఉండాలని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ కోసం సీఈఓ కార్యాలయం నుండి వచ్చే ఏజన్సీ నిర్వాహకులతో కెమెరాల సెటప్ కోసం కావలసిన ఏర్పాట్ల వివరాలను 17వ తేదీలోపు సమర్పించాలని తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం...

### అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

కామేపల్లి, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం అని ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు. కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటుతూ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఐబీ డీఇ బి.శంకర్, డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీషలు మాట్లాడుతూ ఓటు హక్కుపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, గ్రామస్తులు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు, గండు సాగర్, సందీప్, దీవెల రంగయ్య, కేసగాని శ్రీనివాస్, ఓటర్లు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## నేరాలు-దారుణాలు

### జోగ్గూడెంలో చేతిపంపునకు మరమ్మత్తులు



కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త: కామేపల్లి మండలం జోగ్గూడెంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర హ్యాండ్ పంపు గత రెండు రోజులుగా పని చేయకపోవడంతో బుధవారం మరమ్మత్తు పనులను నిర్వహించారు. సర్పంచ్ జర్పల భగవాన్, పంచాయితీ కార్యదర్శి డి.రమేష్‌ల ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేరు పనులను నిర్వహించారు. దీంతో నీటి సమస్య ఇక్కడ తొలగిపోయింది.

## ఆర్థిక సహాయం అందజేత



పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాతనబోయిన చంటి ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూళ్ళ లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి



పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్ద వూర మండలం రావ ఎన్న గూడెంకు చెందిన స్వర్గీయ తూళ్ల లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వారిని నమ్మొద్దు



మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త: మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా గత దశాబ్దకాలంగా పనిచేస్తున్న తనపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రత్యర్థి పార్టీ వారు చేసే మోసపూరిత మాటలకు, ప్రలోభాలకు గురికావద్దని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనలోనే చీలికలు తీసుకవచ్చేందుకు ప్రత్యర్థి పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి పట్ల గులాబీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం వల్ల లబ్దిపొందిన లబ్దిదారులను సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వపథకాలను వివరించి బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్యా, పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన్నరామయ్య, వైస్‌ఎంపిపి మల్లేశ్వరిగోపినాథ్, సర్పంచులఫోరం అధ్యక్షులు కొత్తమర్‌రెడ్డి, అర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు సూర్యానాయక్, కుర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది: మంత్రి కేటిఆర్

చందుర్తి, ప్రభాతవార్త: దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి, రుద్రంగి మండలాల్లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కావాలా... కరెంట్ కావాలా తెలంగాణ ప్రజలే తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అధోగతి పాలయిందని విమర్శించారు. ఈ ఎన్నికలు వేములవాడలో ఆది శ్రీనివాస్‌కు, లక్ష్మీనర్సింహా రావు మధ్య పోటీ కాదని, పార్టీల మధ్య పంచాయితీ అని అన్నారు. మూడు గంటల కరెంట్ కావాలా, ఇరవై నాలుగు గంటల కరెంట్ కావాలా అని ప్రజలు ఆలోచించాలని అన్నారు. తెల్ల రేషన్ కారు ఉన్న వారికి 93లక్షల మందికి ఐదు లక్షల బీమా వర్తింపజేస్తామని అన్నారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ దరిద్రమని తెలిపారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలు కరోనాతో ఇబ్బంది పడ్డారని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో 50వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని, అదేవిధంగా ఇంటింటికి తాగునీరు మిషన్ భగీరథతో ఇస్తున్నామని తెలిపారు.

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లను చైతన్యపర్చేందుకు గాను ఈనెల 16న కేంద్ర ప్రభుత్వ ప్రసార సమాచార మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్రప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక మీనా ఇంజనీరింగ్‌కళాశాల ప్రాంగంలో ఈనెల 16న ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, ఎస్‌బిఐఇపి నోడల్‌అధికారి ప్రేమ్:కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొని మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఎన్నికల మొబైల్‌యాప్ వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై వారిని చైతన్యపర్చనున్నట్లు తెలిపారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో పలువురు చేరిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త: మిర్యాలగూడ పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన న్యాయవాది కాశిమళ్ల సుధీర్‌కుమార్ అధ్వ ర్యం లో సుమారు 100మంది యు వకులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమ క్షంలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి సిద్ధార్థ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో జి.అరుణ్‌కుమార్, డి.చరణ్, టి.వినోద్, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, రాము, విజయ్, నాగరాజు, దాసు, వినోద్, నవీన్, రాము, ఫణీలున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంపత్, గోపి, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈదులగూడెంకు చెందిన బుడిగెజంగాల కులస్తుల 20 కుటుంబాలు బిఆర్ఎస్ 4వ వార్డు ఇంచార్జి బొడ్డు నందకిశోర్‌యాదవ్ అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, బంటు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

## ఓటు వేసేందుకు ...ప్రత్యామ్నాయ ధృవీకరణ పత్రాలు ఇవే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: ఈ నెల 30 వ తేదిన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి.. ఓటరు గుర్తింపు కార్డు ఎపిక్ కార్డు లేకున్న 12 రకాల గుర్తింపు కార్డులను వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం ఎస్పి అఖిల్‌మహాజన్‌తో కలిసి మాట్లాడుతూ ఆధార్, ఉపాధి హామి జాబ్ కార్డు ,బ్యాంకు, తపాల కార్యాలయం జారి చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్, కేంద్ర కార్మికశాఖ జారి చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా ఆర్జీఐ, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ జారి చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ ఫోటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు పబ్లిక్ లిమిటెడ్ జారి చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారి చేసిన అధికారిక గుర్తింపు కార్డులు కేంద్ర సామాజిక న్యాయ సాధికారత, మంత్రిత్వ శాఖ జారి చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.




## నూతన జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

అశ్వాపురం,నవంబర్15,(ప్రభాతవార్త).



భారజల కర్మాగారం నూతన జనరల్ మేనేజర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జగ్గారావును మంగళవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రేగా

అశ్వాపురం,నవంబర్15,(ప్రభాతవార్త).



ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మిట్టగూడెంకు చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబసభ్యులను బుధవారం ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చి త్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దైద నారాయణరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి ఈదర సత్యనారాయణ బొక్క సాంబశివరెడ్డి గజ్జెల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు ఖర్చును రిజిస్టర్లో నమోదు చేయాలి

**-పినపాక ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :

ప్రతి రోజు ఎంత ఖర్చు పెడుతున్నారో ఖచ్చితంగా అభ్యర్థులు రిజిస్టర్లో నమోదు చేయాలని పినపాక ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్తో కలిసి ఎన్నికల బరిలో నిలిచిన 18 మంది అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి అభ్యర్థి ఖర్చు రూ.40లక్షలు మించకూడదన్నారు. 80 సంవత్సరాలు దాటిన వయోవృద్దులకు హోం ఓటింగ్ ప్రతి ఇంటికి వెళ్లి ఓటు వేయించడం జరుగుతుందన్నారు. దేశంలోనే హోం ఓటింగ్ మొదటి సారి అని అన్నారు. ఈ సమావేశంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ కె.నాగరాజు, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పంట కోత ప్రయోగం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



మణుగూరు మండల కేంద్రంలోని మల్లారం గ్రామంలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. మల్లారం గ్రామంలోని సర్వే నెం.49లో గల కారం ముత్తయ్య వరి పొలంలో ప్రయోగాన్ని నిర్వహించగా ఎకరాకు 25 బస్తాలు వచ్చినట్లు జిల్లా ప్రణాళిక అధికారి తెలిపారు. పంట దిగుబడి అంచనా వేయుటడంతోపాటు తద్వారా భవిష్యత్తు ఆహార నిల్వలు, ఉత్పత్తి అంచనాలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఏఎస్వో విజయలక్ష్మి పండిట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రోజు బయటి వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :




ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆరోజు వేరే ప్రాంతానికి చెందిన ఇతర వ్యక్తులకు ఎవరైనా ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన బుధవారం తన సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాల సమీపంలోని పోలీసు శాఖ తరుపున నిబంధనలు, చర్యలు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇళ్లలో ఉండే వారి వివరాలు సేకరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. పోలింగ్ జరిగే రోజు వేరే ఇతర వ్యక్తులు ఇక్కడి ఇళ్లల్లో ఆశ్రయం కల్పించడానికి అనుమతులు లేవన్నారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండేవారు విషయాన్ని గమనించి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎవరైనా ఆశ్రయం కల్పించినట్లయితే సదరు ఇంటి యాజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వసతి గృహంలో వైద్య శిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



మణుగూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో బుధవారం ఎంజేపీటీబీసీఆర్ గర్ల్స్ వసతి గృహం నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. జానకీ, రాంప్రసాద్, అనసూర్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- ఎస్ఎంవో శ్రీధర్ ఆచార్యులు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సమర్ధవంతంగా నిర్వహించాలని ఎస్ఎంవో శ్రీధర్ ఆచార్యులు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల్లో పర్యటించి పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పాఠ్యబోధన తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అభ్యాసన చేసిన అంశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్జీ శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, కోటేశ్వరరావు, రవికుమార్, కొమురం నాగయ్య, నాగశ్రీ, బాస్కర సూరి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు అభ్యర్థులు ఉపసంహరణ

**పినపాక ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :




ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో 22 మంది ఉంగా ఇందులో నలుగురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ బుధవారం తెలిపారు. పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా ఆయన తెలిపారు. ఇటీవల నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పూనెం రంగయ్య, వర్స శ్రీనివాస్, బట్ట విజయ్గాంధీ, మాలోతు సువర్ణలు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు సహకారం అందించవద్దు

**-ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్**

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 15 :

సంఘవిద్రోహ శక్తులకు సహకారం అందించవద్దని ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామం సుందరయ్యనగర్ను సందర్శించి అక్కడి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశించినట్లయితే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. సంఘ విద్రోహ శక్తులకు ఎటువంటి ఆశ్రయం, సహాయ, సహకారాలు అందించవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య తలెత్తిన స్థానిక పోలీసులను సంప్రదించి సమస్య పరిష్కారానికి సహకరించాలని ఆయన అన్నారు. ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఈటల 20ఏళ్లలో హుజురాబాద్‌కు చేసిందేమి లేదు





- గజ్వేల్‌కు వెళ్లి అక్కడ మీ బిడ్డను.. హుజురాబాద్‌కు వచ్చి ఇక్కడ మీ బిడ్డను అంటున్నాడు
- బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన 20సంవత్సరాల కాలంలో ఈటల రాజేందర్ సానుభూతి మాటలు మాట్లాడడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమి లేదని, హుజురాబాద్‌లో ఓడిపోతానన్న భయంతోనే.. గజ్వేల్‌కు వెళ్లి అక్కడ మీ బిడ్డను అంటున్నాడు.. హుజురాబాద్‌కు వచ్చి ఇక్కడ మీ బిడ్డను అంటున్నాడు.. ఇంకా ఎంతకాలం ప్రజలను మోసం చేస్తావు అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బుధవారం జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి, నాగంపేట, రాచపల్లి, మల్లన్నపల్లి, శాయంపేట, బిజిగిరిషరీఫ్, ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి, సిరిసేడు, మర్రివానిపల్లి, చిన్నకొమిటిపల్లి, ఇల్లందకుంట, శ్రీరాములపల్లి గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. బిజిగిరషరీఫ్‌లోని పవిత్ర ఇంకూషావళి దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, చాదర్‌ను సమర్పించారు. దర్గా మతపెద్దలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్‌కు శాలువాలతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిజిగిరిషరీఫ్ గ్రామంలో ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్ మాట్లాడుతూ గడిచిన 10సంవత్సరాల కాలంలో ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను పూర్తిగా విఫలమైయ్యారని తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో రైతులను, నిరుద్యోగులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతూ కాలం వెల్లబుచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతినెల సరైన సమాయానికి జీతాలు ఇస్తున్నారా..? ఎప్పుడు ఇస్తున్నారు..? ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు ఎప్పుడు వస్తున్నాయి.. గాడితప్పిన ప్రభుత్వాన్ని ఇక ప్రజలు గాలిలో కలిపే రోజులు దగ్గర పడ్డాయని ప్రణవ్ జోస్యం చెప్పారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమం పేరుతో హుజురాబాద్‌లో శాసనసభ్యునిగా గెలుపొంది, రెండు పర్యాయాలు మంత్రిగా బాధ్యతలు చేపట్టి హుజురాబాద్‌కు ఏం ఒరిగపెట్టవో.. తేటతెల్లం చేయాలని ప్రణవ్‌బాబు డిమాండ్ చేసారు. హుజురాబాద్‌లో ఈటల అభివృద్ధి చేస్తే.. ఎందుకు గజ్వేల్‌కు పారిపోయావో.. నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. డిసెంబర్ 3తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆ వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ప్రణవ్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణమే.. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహిళల సంక్షేమం కోసం ప్రతి మహిళకు నెలకు 2500రూపాయలు, ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలండర్ అందిస్తామన్నారు. నియోజకవర్గంలో డిజిటల్ లైబ్రరీలు, ప్రత్యేక స్టడి సెంటర్లు ఏర్పాటు చేసి, పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సమాయత్తం అయ్యేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మద్యం దుకాణాలు పెంచి యువతను మత్తుకు బానిసలు చేస్తున్నదని ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేసారు. నిరుద్యోగులను మభ్యపెట్టేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం, మళ్లి వాటిని రద్దు చేయడం, దొడ్డిదారిని కేసులు వేయించడం తప్ప ప్రభుత్వం చేసేందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు కార్యచరణ రూపొందించినట్లు ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. యువకులు, ఉన్నత విద్యకోసం యువ వికాస పథకం కింద 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయన్నుట్లు ఆయన తెలిపారు. ఈ పనులన్ని చేయడానికి మీ బిడ్డగా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఓటు వేయాలని ప్రణవ్‌బాబు చేతులెత్తి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, అరుకాల వీరేశలింగం, మాధవరావు, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, గూడెపు సారంగపాణి, సాయినిరవి, ఇమ్రాన్, ఇక్బాల్, దొమ్మటి వెంకన్నలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి

- మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అక్క, చెల్లెల్లారా.. అన్నదమ్ముల్లారా, అవ్వ, తాత మీకు దండం పెట్టి కడుపులో తలపెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి.. ఇరవై ఏళ్ళుగా చేయని అభివృద్ధి 5 సంవత్సరాలలో చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుతుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రైతులకు 19వేల కోట్లు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. మొండికుంటను రెండు కోట్లతో అభివృద్ధి చేస్తానని, తాళ్ళల్ల వారిపై బ్రిడ్జి కట్టిస్తానని గ్రామంలో బొడ్రాయి, శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయం పున: నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. మడిపల్లి గ్రామంలో నాకు మెజార్టీ ఓట్లు వేసి గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా మేము ప్రజా సేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న అవకాశం ఇవ్వమని ప్రాధేయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సహంతో మీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాడని అన్నారు. అనంతరం 30 మంది బిజెపి పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి కౌశిక్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బిఆర్ఎస్‌లో 'భీ' టీం రెడీ ?

- దిక్కులు చూస్తున్న సీనియర్ నాయకత్వం - అపర చాణక్యుడి ఆట మొదలెట్టిన టీం లీడర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీలో 'భీ'టీం సిద్ధమైనట్లు విశ్వసనీయమైన సమాచారం. గత కొంత కాలంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పొడి పొడిగా రాజకీయాలు నడుస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఈ నెల 30వ తేదీన జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసి ఉపసంహరణ గడువు బుధవారంతో ముగియడంతో ఇక ఎన్నికల ప్రచారంపైనే ప్రధాన పార్టీ అబ్యర్థులు దృష్టి కేంద్రీకరించారు. దరిమిలా రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సారి తన ప్రచార పంథా ఎవ్వరికీ ఊహకందని విధంగా తన ప్రచార శైలిని మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రామగుండం నియోజక వర్గంలో అర్బన్, రూరల్ రెండు ఉన్నాయి. ఇందులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లు అర్బన్ ఏరియా పరిధిలోకి వస్తాయి. అంతర్గాం, పాలకుర్తి రెండు మండలాలు గ్రామీణ ప్రాంతంలోకి వస్తాయి. అయితే రెండు డివిజన్లలో కార్పొరేషన్ ప్రధానంగా ఉంటుంది. మొత్తం రామగుండం నియోజక వర్గంలో 2లక్షల 19వేల 882 ఓట్ల సంఖ్య ఉంది. ఇందులో కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో దాదాపు ఒక లక్ష డెబ్బై వేల ఓట్ల సంఖ్య ఉంటుంది. అందుకే కార్పొరేషన్ పరిధిలోని ఓట్లు అత్యంత కీలకంగా పరిగణిస్తారు. ఈ విషయాన్ని రామగుండంలో అనుభవం కలిగిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పార్టీలో ఏర్పడిన పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 34 మంది కార్పొరేటర్లలో కొంత మందితో కొన్ని సందర్భాలలో తలెత్తిన చోటా మోటా విషయాలను దృష్టిలో ఉంచుకొని, 50 డివిజన్లలో ఒక్కొక్క డివిజన్లలో 5 గురు చొప్పున మొత్తం 250 మంది యువకులను ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ విషయం కార్యకర్తలలో ఇప్పటికే హాట్ హాట్‌గా చర్చనీయాంశంగా ఉంది. కోరుకంటి చందర్ నూతనంగా అమలులోకి వచ్చే అంశం ఏమిటంటే కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో ఒక్కొక్క డివిజన్‌లో ఐదుగురు చొప్పున నూతన క్యాడర్ రంగంలోకి దిగుతుంది. వీరు అయిదుగురు సమన్వయంతో సంబంధిత డివిజన్లలోని ఓటర్లందరినీ ప్రత్యేక్షంగా ముఖా ముఖిగా కలుసుకొని మాట్లాడారు. రానున్న పది నుంచి పదిహేను రోజుల పాటు దినం తప్పకుండా ప్రతీ ఒక్క ఓటర్‌ను కలిసి ఓట్లు వేయాలని చెప్పడమే వారి ఏకైక పనిగా నిర్ణయించారు. కోరుకంటి చందర్ ఇప్పటికీ స్వతహాగా ఇది నాల్గవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేయడం. అంతకు ముందు కూడా కొప్పుల ఈశ్వర్ ఎన్నికలలో ప్రధాన బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత కూడా రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో కూడా ఆయన బాధ్యతలు స్వీకరించారు. రామగుండంలో ఈ సారి నూతనంగా నిర్మించి బీ టీంతో విజయం కావాలన్న ఎత్తుగడ ఏ మేరకు సక్సెస్ అవుతారని అందరూ ఆసక్తిగానే చూస్తున్నారు.



## నల్ల బంగారు గనులకు కాంగ్రెస్ పార్టీ జీవం పోసింది

- నష్టాల ఊబిలో కూరుకుపోతే ఈక్విటీ పెంచి దారిన పెట్టింది
- బొగ్గు గనులను జాతీయం చేసిన ఘనత ఇందిరమ్మది
- కాంగ్రెస్ పార్టీతోనే సింగరేణికి భవిష్యత్
- ఓసిపి 5 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయి ఖాయిలా పరిశ్రమల జాబితాలో పడిపోయే క్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆనుకుని సంస్థను లాభాల బాటలోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని మక్కాన్‌సింగ్ అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల సందర్భంగా గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి సంస్థకు చెందిన ఓపెన్‌కాస్ట్ 5వ గనిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచార సభలో పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని చెప్పారు. 1992 ప్రాంతంలో సింగరేణి సంస్థ దాదాపుగా 400 కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోయిన సందర్భంలో అప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా ఉన్న మన నాయకులు స్వర్గీయ జి.వెంకటస్వామి అప్పటి భారత ప్రధాని పివి నర్సింహా రావుతో మాట్లాడుతూ సింగరేణి ఈక్విటీ పెంచి 400 కోట్ల రూపాయలు కేటాయించి, సింగరేణి సంస్థకు పునర్నిర్మాణం చేసి, కార్మికులు లక్షల రూపాయలు లాభాల వాటా తీసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. ముందుగా ప్రాజెక్ట్ ఆవరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రాజెక్ట్‌లో ఉన్న కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ఇన్‌కంట్యాక్స్ రద్దు చేస్తామని, సింగరేణి పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా సురక్షిత పరిపాలన చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. సింగరేణిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి మీద దృష్టి పెట్టరు కానీ, వాటిపై ప్రశ్నిస్తారనే భయంతో యాజమాన్యం కావాలని చేస్తున్నారని అన్నారు. కార్మికులను కలిసే స్వేచ్ఛ కూడా యాజమాన్యంఇవ్వడం లేదని





ఆరోపించారు. ఎన్నికల కమీషన్ ఆలోచించి కార్మికులను కలిసి ఓట్లు అడిగే హక్కు కల్పించాలని కోరారు. సింగరేణి నిధులను దుర్వినియోగం పరిచిన కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తామని, అండగా ఉంటామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు ఫైవింక్లయిన్ ఏరియా చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. ఒగ్గు, డోలు కళాకారుల ఆట పాటలతో, టపాసుల మోతలతో ప్రాజెక్ట్ వరకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.




## భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరం

**-బీఏఎస్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ పాయం రవివర్మ**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*




భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి సందర్భంగా బుధవారం భద్రాచలం ఆదివాసీ సమితి(బీఏఎస్) కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ వద్ద బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరం అని అన్నారు. బ్రిటీష్ వారి నుండి భారతీయులకు విముక్తి కోసం బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జార్ఖండ్ అడవులలో ఉండి భీకర పోరాటం చేసిన భారతీయ ఆదిమ జాతుల స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పూనెం కృష్ణ దొర, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, సభ్యులు ఇర్ప శ్రీనివాస్, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొండ్రు సుధారాణి, మహిళా నాయకురాలు అట్టం కమల, అట్టం రామలక్ష్మి, మహిళలు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి అవసరం

**-జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వర చారి**

*భద్రాచలం, ప్రభాతవార్త:*

భద్రాచలం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా జిల్లా విద్యాధికారి సందర్శించారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న తరగతులను, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పిల్లల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. పిల్లల రోజువారి షెడ్యూల్‌ను అడిగి తెలుసుకున్నారు. 10 జీపీఏ సాధించేందుకు విద్యార్థులు పక్కా ప్రణాళికతో అభ్యసన చేయాలని, దీనికి అనుబంధంగా ఉపాధ్యాయులు నిరంతర విద్యా బోధనను అందించి, అధిక ఉత్తీర్ణతకు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం నుండి ఫేష్ రికగ్నేషన్ యాప్ ద్వారా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నమోదవుతారని, దీని ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన యూనిక్ ఐడెంటిఫికేషన్ లభిస్తుందని, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో కూడా ఈ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబరు ప్రాధాన్యతను సంతరించుకొని ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటెండన్స్ రిజిస్టర్‌లను పరిశీలించి, దానికి అనుగుణంగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌లోని విద్యార్థుల రిజిస్ట్రేషన్‌ను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్‌లు జె.అన్నామని, ఎస్‌కే.సైదులు, ఎన్.సతీష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ పి.లీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం 1, 2 యూనిట్స్ ఆధ్వర్యంలో జాన్ మిల్టన్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన క్షయ వ్యాధిపై అవగాహన, యాక్టివ్ టిబి కేస్ ఫైండింగ్(ఏసీఎఫ్) సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అంటు వ్యాధులపైన అవగాహన ఏర్పరుచుకోవాలని, ముఖ్యంగా కరోనా వ్యాధి తర్వాత క్షయ వ్యాధి క్రమేణ విస్తరిస్తుందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సోయం బాబురావు పీఎండీటీ టీబీ హెచ్ఐవీ కోఆర్డినేటర్ ఎండీఆర్ టీబీ గురించి వివరించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రభుత్వ, ప్రైవేటు సమన్వయకర్త సోమయ్య మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గటం,




రాత్రులు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడాలో రక్తం పడడం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్లి తెమడ పరీక్ష, ఎక్రేస్ పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చునని స్రీకన్ మీద తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ వీరన్న, శ్యాం ప్రసాద్ రెడ్డి, జువాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ శ్రీను, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌టీఈపీ కీ సిబ్బంది, సెక్యూర్ ఎన్‌జీఓస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంలోని శాంతినగర్, కూనవరం రోడ్డు, కొత్తపేట కాలనీ, మెడికల్ కాలనీ, సుభాష్ నగర్ ఏరియాలలో మెయింటినెన్స్ పనుల దృశ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ భద్రాచలం ఏడీఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు ఈ పనులు కొనసాగుతాయని, ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలివేయడం జరుగుతుందని అన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

## అదనపు జిల్లా జడ్జి నీరజకు ఘన సన్మానం

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేసి అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతిపై కరీంనగర్‌కు వెళ్లిన నీరజను కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్‌పాటిల్ మాట్లాడుతూ... నీరజ సేవలను



కొనియాడారు. తొలుత బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్ స్వాగతం పలికారు. ఈకర్యాక్రమంలో రావిలాల రామారావు, దుంప్ర రమేష్, సాహు సంతోష్‌లాల్, మనోరమ, పీపీ పీవీడీ లక్ష్మి, లావణ్య, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాద్, లక్కినేని సత్యనారాయణ, శాంత, కాంతయ్య, మహాలక్ష్మి, నల్లమల ప్రతిభ, శిరీష, రామస్వేత, సాహితీరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 15 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట నరసమ్మ ప్రమీల నరసయ్య కుమార్తె వివాహానికి కోడూరు శివకుమార్ బుధవారం హాజరయ్యారు. ఈసందర్భంగా వధూవరులను ఆశీర్వదించి వారికి రూ.5,116లను ఆర్థికసాయంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడంలో తనవంతుగా ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం నాయకులు యాట రామచంద్రయ్య, కుర్రాం కనకయ్య, పసుల శ్రీనివాస్, పరుశరాములు, కుర్రాం రాములు, యాట సత్తయ్య, గడ్డల నర్సయ్యా, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాలికలను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు

*పాలకుర్తి, నవంబరు 15 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన ప్రైమరీ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ గుండెసోమయ్య స్వగృహంలో జరగిన ఓ శుభకార్యానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన శుభకార్యంలో బాలికలను ఆశీర్వదించారు. వీరమనేని యాకాంతరావు, మండలరైతు కోఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ కడుదుల కరుణాకర్‌రెడ్డి, పాలకుర్తి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

*బచ్చన్నపేట, నవంబరు 15 ప్రభాతవార్త :*



ఉరివేసుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని నారాయణ పురంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల్‌నగర్‌కుచెందిన వద్ది దుర్గేశ్(22) వృత్తిరిత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడని, మంగళవారం రానరతి బయటకు వెళ్లి వస్తానని చెప్పిన దుర్గేశ్ బుధవారం తెల్లవారుజాము వరకు ఇంటికి రాలేదని, ఈనేపథ్యంలో నారాయణపూర్ గ్రామంలోని ఎడ్ల లింగారెడ్డి వ్యవసాయ బావి వద్ద ఉన్న చింతచెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు సమాచారం తెలియడంతో సంఘటన స్థలంవద్దకు కుటుంబ సభ్యులు వెళ్లి చూసి దుర్గేశ్‌గా గుర్తించారు. కాగా, తన కుమారుడు మృతిపై అనుమానంతో విచారణ జరిపి న్యాయం చేయాలని తల్లి వద్ది భాగ్య పోలీసులను కోరడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

# పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం

## -వార్త ఎఫెక్ట్

### -స్పందించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణ కుమారి

### -శాఖ పరంగా ఏఎన్ఎంకు మెమో జారీ



చింతపల్లి ప్రభాతవార్త: చింతపల్లి మండలం విటీ నగర్ పిహెచ్సి పరిధిలోని పోలేపల్లి పల్లె దావఖానాలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సమయపాలన పాటించ కుండా తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రశ్నించిన ప్రజలపై వితండవాదం చేస్తున్న ఏఎన్ఎంపై బుధవారం ప్రభాత వార్త పత్రికలో "పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ కుమారి స్పందించారు. బుధవారం పోలేపల్లి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంకు మెమో జారీ చేయాలని విటీ నగర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ కృష్ణను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, దావఖనకు వచ్చే రోగుల పట్ల సత్ప్రవర్తన లేకుండా నాణ్యమైన వైద్యం అందించని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారి వెంట విటీ నగర్ వైద్యాధికారి వంశీ కృష్ణ, హెచ్ఈఓ వివి చారి, దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ హెచ్ఈఓలు కృష్ణ స్వామి, ఖలీల్, సూపర్‌వైజర్ అమృతమ్మ ఉన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు అందరు సహకరించాలి

- శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోండి
- గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టంగా ఉంటుంది
- అవాంఛనీయ సంఘటనలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయి



చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు కోదాడ డీఎస్పీ ప్రకాష్‌యాదవ్ సూచించారు. రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎని ్నకల దృష్ట్యా బుధవారం మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. అంతకుముందు పోలీస్ కేంద్ర బలగాలతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ సమస్యాత్మక పోలింగ్ కే ంద్రాల్లో కేంద్ర బలగాలు, పోలీసులతో నిఘా పటిష్టం చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ప్రలోభాలకు గురవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామాలైన తమ్మవరం, పీక్లానాయక్ తండా, కిష్టాపురం, నక్కగూడెం, చింతలపాలెం, గుడిమలా ్క పురం గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటున్నారు. అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటినిప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరారు. కోదాడ రూరల్, సిఐ రామకృష్ణరెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్‌కమలాకర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని హరాహరిసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ కుమారుడు మారుతి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. తన కుమారుడి జన్మదినం సందర్భంగా అయ్యప్ప దీక్షాధారులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు తమ కుమారుడు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల, ఆయల కమిటీ సభ్యులు, మాలదారులు పాల్గొన్నారు.

# ఆకాశ దీపోత్సవం

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త: కార్తీక మాసంలో భాగంగా నడిగూడెం, సిరిపురం, రత్నావరం గ్రామాల్లోని శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భకు ్తలు ఆలయాలను సందర్శించి వత్తులు వెలగించారు. ఆకాశ దీపోత్సవంలో నూనెను వేసి కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. కార్తీ ్తక మాసంలో దీపానికి అధిక ప్రాధాన ్యత ఇస్తారు. ఈ క్రమంలోనే నెల రోజుల పాటు ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహిస్తుండటంతో భక్తులు పాల్గొని భక్తి పారవశ్యాన్ని చాటుకుంటున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- దళితులను అవమానిస్తే సహించం
- దళితులు ఆర్థికంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- దళితబంధు పథకం పొందిన ప్రతి లబ్దిదారుని కుటుంబం సంతోషంగా ఉంది



**చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త**కిష్టాపురం గ్రామంలో దళితులకు ఇచ్చిన దళితబంధు పథకంలో కమీషన్లు తీసుకున్నారని అవతవకలు జరిగాయని తప్పుడుప్రచారాలు చేస్తే సహించేదిలేదని కిషా ్టపురం ఎస్సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ ్ట నాయకుడు దేవపంగు ఆరోను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభు న్నతి కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ్ట అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కిష్టాపురం గ్రామంలోని 67 ఎస్సీ కుటుంబాలకు దళితబంధు పథకం ఇచ్చారన్నారు. జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి నిష్పక్షపాతంగా కమీషన్లకు కక్కుర్తి పడకుండా లబ్దిదారుడు ఎంపిక చేసుకున్న యూనిట్‌కు రూ.10లక్షలు అందేలా కృషి చేశారన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు ఒక్కో లబ్దిదారుని వద్ద రూ.3లక్షలు కమీషన్ తీసుకున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయవద్దని హెచ్చరించారు. కేవలం ఓటుకు మాత్రమే దళితులను ఉపయోగించుకున్నారని, ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు, మోసపు మాటలు చెప్పడం సరికాదని హెచ్చరించారు. దళితులను కించ పరిచే విధంగా నీచపు రాజకీయాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ నాయకులు, పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ పోస్టులల్లో విద్యార్థులు చక్కగా విధులను నిర్వహించారు. ముగింపు సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ ప్రాధాన్య తను తెలిపారు. విద్యార్థులు చక్కగా పాఠాలను బోధించడాన్ని చూసి అభినందించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధాయులు రామదాసు, ఉపాధ్యాయులు శారద, నాగలక్ష్మి, సునీతకుమారి, చిన్నప్ప, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సిపిఎం నాయకులు

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ముస్కు వెంకయ్య సంతాప సభ బుధవారం పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వెంకయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీ పటిష్టతకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరట్ల శ్రీనివాస్, వెంకటనారాయణ, వినోద్, ప్రసాద్, శ్రీను, వీరస్వామి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మునగాల ప్రభాతవార్త:




బుధవారం కలకోవ గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్లయ్య యాదవ్ అహర్నిశలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకొని నిత్యం ప్రజల కోసం పాటుపడిన నాయకుడు కోదాడ నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలవాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు, మండల బీఆర్ఎస్ నాయకులు గన్నా నర్సింహారావు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు మునగలేటి వీరబాబు, తొండల లింగయ్య, పనస వీరయ్య, అమరగాని వీరభద్రం, ముదిగొండ సైదులు, పనస శ్రీను, మామిడి మైసయ్య, తొండల ఉపేందర్, అనంతు శ్రీనివాస్, మునగలేటి నాగయ్య, మునగలేటి శేఖర్, కుక్కడం సైదులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత



విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## భద్రాద్రిలో భారీగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత


భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఎక్సైజ్ కమీషనర్ జ్యోతిబుద్ధా ప్రకాష్ ఉత్తర్వుల ప్రకారం, ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్ధన్‌రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాలనుసారి ఏఈఎస్ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెల్లిపాక రోడ్‌లోని ఇండియన్ ఆయిల్‌బంక్ వద్ద వాహన తనిఖీలు చేయగా మహారాష్ట్రలోని లాతూరుకు చెందిన అల్లభక్ష నజీర్, హీన అమిర్‌షేక్ అనే మహిళ ఏపీ09బీవై4777 అనే నెంబర్ గల స్కూడలోవర్ కారులో గంజాయిని రవాణా చేస్తూ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద పట్టుపడినట్లు సీఐ వై.సర్వేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సా రాష్ట్రంలోన మల్కానగిరిలో గంజాయిని కొనుగోలు చేసి దానిని స్కూడా కారులో వెనుక సీటు భాగంలో ప్రత్యేకంగా అర ఏర్పాటు చేసి దానిలో గంజాయి ప్యాకెట్లను అమర్చి తరలిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 102 కేజీల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన కారు, 4 మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న వాటి విలువ సుమారు రూ.28,90,000 ఉంటుందని పేర్కొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం బుధవారం జంగారెడ్డిగూడెం చేరుకుని అక్కడ భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి జంగారెడ్డిగూడెం వాసులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్తధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వేలాదిమంది జంగారెడ్డిగూడెం వాసులు శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



## ఆయుర్వేద వైద్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

-పాత నారాయణరావుపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆయుర్వేద వైద్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయుర్వేద వైద్య చికిత్సల వల్ల ఎన్నో వ్యాధులను పారద్రోలవచ్చని ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డా.ఈ.ఉషారాణి ప్రజలకు తెలిపారు. మండల పరిధిలోని పాతనారాయణరావుపేట గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నందు ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఉషారాణి వైద్యశిభిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ .. ఆయుర్వేద వైద్యచికిత్సల ద్వారా ఎన్నో రకాల వ్యాధులను అరికట్టవచ్చని, కీళ్ళవాతం, గ్యాస్ ట్రబుల్, అజీర్ణం, చర్మవ్యాధులు, స్త్రీ సంబంధించిన వ్యాధులు, రక్తహీనత, పుండ్లు, మెడనొప్పులు, కిడ్నీ రాళ్ళు, మలబద్ధకం, జలుబు, దగ్గు, ఆయాసం, జ్వరం, తదితర వ్యాధులకు ఆయుర్వేద చికిత్సలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యశిభిరానికి వచ్చిన 60 మంది ప్రజలకు వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది ఎన్‌సీఎస్ ఈశ్వరి, ఏఎన్ఎం సరోజిని, ఆశావర్కర్ నాగమణి, స్థానిక అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం హెడ్‌కానిస్టేబుల్ టీ.కృష్ణయ్య మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామం సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై వస్తున్న ఒక వ్యక్తి పోలీసులను చూసి కంగారు పడుతూ మోటార్ సైకిల్‌ను వెనక్కి తిప్పుకుని వెళ్తుండగా పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కిష్టారం తాలూక చంద్రుగూడెం గ్రామానికి చెందిన మిడియం జోగారావుగా గుర్తించారు. అతని వద్ద సుమారు రూ.1800ల విలువ చేసే 6 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో తక్కువ ధరకు కొని తెలంగాణ రాష్ట్రంలో నాటుసారాను విక్రయిస్తున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపారు. స్వాధీన పరుచుకున్న నాటుసారాను, మోటార్ సైకిల్‌తో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మతిస్థిమితం లేని బాధితరాలు కుటుంబాన్ని ఆదుకున్న మానవ హక్కుల సంఘం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ అనుమానాలు శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిస్టిక్ అధ్యక్షురాలు కుంజా వీరభద్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో గల ఎస్టీ కాలనీకి చెందిన వరుస ఆదిలక్ష్మి, పాపారావుల కుమార్తె కృప కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు ఆ బీద కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు వీరభద్రమ్మ మాట్లాడుతూ.. మానవ హక్కుల సంఘం నుండి ఎంతో మంది బీద కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు, సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందించడమే మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జై బాబు, ఎం.రమేష్, లక్ష్మయ్య, ఎస్.లక్ష్మీనర్సు, గ్రామ పెద్దలు తాటి సహదేవుడు, కుంజా రామచంద్రం, పొడియం రవి, గుండె వీరాసవనఇమ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య కళాజాత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఆవల నాగిరెడ్డి కాటన్ ఆధ్వర్యంలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల కేంద్రంలో బుధవారం కళాజాత నిర్వహించారు. డిపిఆర్ఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ తిరుమల చారి ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఓటర్‌ను చైతన్య పరిచేందుకు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఓటు హక్కును ఎందుకు వినియోగించుకోవాలో వివరంగా కళాకారులు తమ పాటలు ద్వారా ఓటర్లకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణను కాపాడాలని కోరారు. ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# సీ విజిల్ యాప్‌ను ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 - ప్రభాతవార్త:



ఎన్నికల ఉల్లంఘన మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతీ ఒక్కరూ సీ విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగం, ఓటరు స్లిప్పులు పంపిణీ, సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీ విజిల్ యాప్‌ను బూత్‌స్థాయి అధికారులు, పార్టీల ఏజెంట్లు తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. సీ విజిల్ యాప్‌లో ఉల్లంఘనలపై ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచానికి పరిమితమైన వ్యక్తులకు ఫారం 12డీ ద్వారా ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ కేటగిరికి చెందిన వ్యక్తులు ఓటుహక్కు వినియోగం సమాచారాన్ని ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా పోటీ చేసే అభ్యర్థులకు ముందస్తు సమాచారాన్ని అందించనున్నట్లు చెప్పారు. బూత్‌స్థాయి అధికారులు పంపిణీ చేసిన ఓటరు స్లిప్పులతో ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీల నుంచి బీఎస్పీ నాయకులు ఆనందరావు, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## సెల్‌ఫోన్లను అందజేసిన సీఐ

కొత్తగూడెం క్రైం, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి తన మొబైల్‌ను కూలీలైన్‌లో పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదే విధంగా గత నెల 25వ తేదీన కొత్తగూడెం రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన శివరాం అనే వ్యక్తికూడా త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో తన మొబైల్ పోయిందని ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు వెంటనే వారి మొబైల్స్‌ను కనుగొన్నారు. దీంతో బుధవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళి చేతుల మీదుగా వారికి ఈ మొబైల్స్‌ను అందించారు.

## ఆటో పల్టీ...మహిళ మృతి

### -పలువురికి తీవ్ర గాయాలు

ములకలపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :



వెనుక నుంచి వచ్చిన ఆటో మరో ఆటోను పల్టీ కొట్టగా మహిళ మృతిచెందగా...పలువురికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ కుంటినాగులగూడెం సమీపంలో బుధవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన పలువురు బయ్యారంలో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ప్యాసింజర్ ఆటోను కిరాయికి మాట్లాడుకుని బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో కుంటినాగులగూడెం శివారులో ఆటోను వెనుక నుంచి వస్తున్న మరో ఆటో ఢీకొట్టగా ముందున్న ఆటో ఒక్కసారిగా పల్టీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఊరబెద్ది నాగమణి(38) కిందపడి అక్కడికక్కడే మృతిచెందగా అందులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిలో గొల్ల భద్రమ్మ, ఊరబెద్ది వెంకటలక్ష్మి, ఊరబెద్ది లక్ష్మి, పాచం రమాదేవిలతో పాటు మరికొందరు గాయపడ్డారు. గాయాలైన వారిని స్థానికులు హుటాహుటీన అంబులెన్స్‌లో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. ఆటోప్రమాదంలో మృతిచెందిన నాగమణికి భర్త సైదులు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉంటే ప్రమాదవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మెచ్చా అక్కడకు వెళ్లి నాగమణి మృతదేహానికి నివాళులర్పించారు. గాయపడిన వారిని బీఆర్ఎస్ నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## మణుగూరులో చోరీ

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్ 15 :



మణుగూరు పట్టణం లో బుధవారం రెండు ఇళ్లలో దొంగలు చోరికి పాల్పడ్డారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్, శ్రీశ్రీ నగర్ ప్రాంతాల్లో బుధవారం పట్టపగలే దొంగలు తాళం వేసిన ఇండ్లలోకి చొరబడి చోరికి పాల్పడటంతో సమాచారం తెలుసుకున్న మణుగూరు పోలీసులు ఇండ్లను పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. చోరి జరిగిన ఇండ్లలో సుమారు 12 తులాల వరకు బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.

## విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

### -పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 15 :



ప్రతి గ్రామపంచాయతీలో కార్యదర్శులు విధి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని పాతరెడ్డిపాలెం, వెంకట్రావ్‌పేట, జగ్గారం, ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి పంచాయతీలో బాధ్యతాయుతంగా సిబ్బంది పనులు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు 5 నుండి 6 గ్రామ పంచాయతీల్లో స్వయంగా పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అశోక్, ఆదినారాయణ, జయపాల్‌రెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిల్లా కోర్టు ఏవోకు సన్మానం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 15 - ప్రభాతవార్త:

బదిలీపై వెళ్తున్న జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గద్దం అనీతారాణికి జిల్లా కోర్టులో న్యాయవాద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరితలు ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువ కప్పి సన్మానించారు. న్యాయవాద ఉద్యోగుల సంఘం న్యాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంశెట్టి రమేష్, డీకొండ రవికుమార్, లగడపాటి సురేష్, మల్లికార్జున్, మీనాకుమారి, ప్రమీల, శ్రీరంగం రామకృష్ణ, సత్యనారాయణ, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 14వ తేదీన ఉదయం పాత డిపో సెంటర్ వద్ద మహిళా ఎస్సై విజయకుమారి తన సిబ్బందితో ఎన్నికల విధుల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి బైక్‌పై వస్తుండగా అతన్ని ఆపారు. అయితే తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ప్రయత్నించగా పోలీసులు పట్టుకొని విచారించారు. బైక్ దొంగలించానని తన పేరు మూల కృష్ణారెడినడ అని, గార్ల బయ్యారం గ్రామానికి చెందిన వాడినని అన్నారు. అంతేకాకుండా అతనిపై 22 కేసులు ఉన్నాయని, అందులో గార్ల బయ్యారం పీఎస్‌లో 4 కేసులు, కొత్తగూడెం 2టౌన్‌లో 2 కేసులు, కొత్తగూడెం త్రీటౌన్‌లో 1 కేసు, ఖమ్మం 2టౌన్‌లో 5 కేసులు, ఖమ్మం రూరల్‌లో 4 కేసులు, పాల్వంచ పట్టణంలో 1 కేసు, బూర్గంపాడులో 1 కేసు, బషీరాబాద్‌లో 1 కేసు ఉన్నాయని మోటార్ సైకిల్‌ను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నింధితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మురళి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిని వారిని పరామర్శించిన లగడపాటి

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:



మండలంలోని లోతువాగు వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ బుధవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. తలకు తీవ్రగాయాలు అయిన కుర్సం సాయిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. గాయపడిన వారిలో కుర్సం సాయి, మెట్ల కిరణ్, గోపీ ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు ఇస్తారి, పల్లపు బజారు, చింతల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10వేల చొప్పున పంపించిన రూ. 30వేల నగదును బుధవారం ట్రస్ట్ సభ్యులు, నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పొలగాని స్వామి, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాలు, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న, బోయస్వామి, చిన్న స్వామి, మాదగోని నరేష్, సోమన బోయిన మహేష్, దండంపల్లి శివ, మర్రి అశోక్, సుగూరి శ్రవణ్, ఈదుల



శివ, రూపని వెంకన్న, జన్నపాల స్వామి, సాగర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాదం భిక్షపతి

*చిట్యాల,నవంబర్ 15, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని ఎస్‌బిఆర్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో చిట్యాల మండల గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తున్న బాదం బిక్షపతిని సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ సుంకరి బిక్షం గౌడ్‌ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతిని చిట్యాల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శరత్, బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, దంతూరి సైదులు గౌడ్, యాదయ్య, వనజ, అంజయ్య, లింగస్వామి, కరుణాకర్ గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## భగవాన్ బీర్సాముండా జయంతి

*దేవరకొండ,15నవంబర్,ప్రభాతవార్త:*



భగవాన్ బీర్సా ముండా జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ కళాశాలలో ఎబివిపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హక్కులకోసం పోరాడిన యువకిశోరం బీర్సా ముండా అని అన్నారు. అణగారిన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడిన నిజమైన మహానుభావుడుఅని, స్వతంత్ర ఉధ్యమానికి సామాజిక సామరస్యంకోసం చేసిన కృషి దేశ ప్రజలకు ఎల్లవేళలా స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అంకురి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ యలమల్ల హేమ సుందర్, అమితేష్, ఈశ్వర్, అంజలి, కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబంధుల పార్టీ కాంగ్రెస్‌ను రాష్ట్రంలో రానివ్వం

కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే గోసపడతారు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది : బిఆర్ఎస్ నేత జిట్టా

*బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త*



సిఎం కేసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది పలుకుతాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పలువురు నాయకులు జిట్టా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ రాబంధుల పార్టీని ఆ పార్టీకి ఓట్లేస్తే అంతేనన్నారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఆకుల ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, చింతల లక్ష్మీనారాయణ, కడెం సాయిలు, సోమవారం శంకర్, ఇస్తారి, చంద్రశేఖర్, శ్రీకాంత్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చెరుకు భాస్కర్, గాండ్ల రవి, కనకబోయిన నాగరాజు తదితరులున్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పైళ్ల వనితారెడ్డి

*బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేసిఆర్ బరోసా పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల నాయకత్వంలో కేసిఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించడం జరిగిందని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, గాదె కవిత నరేందర్‌రెడ్డి, రాపర్తి రామకృష్ణ, జక్కి నగేష్, పిట్టల శ్యామల శ్రీనివాసులు, జాన మల్లేశం తదితరులున్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

*బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు, మహదేవపురం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు బుధవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమడుగు గ్రామానికి చెందిన కొంగల నర్సింగరావు, బండారి శ్రీరాములు, మహదేవ పురంకు చెందిన ఎలిమినేటి స్వామిరెడ్డి, ఆకుల శివప్రసాద్, దేవరకొండ స్వామి, మునిగాల లక్ష్మయ్య, ఎండి. ఖలీల్‌పాషా, వెంగళ బాల్‌రెడ్డి, పచ్చి మట్ల రాము, మునిగాల లింగస్వామి, మునగాల సాయి, జంగయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కార్యక్రమంలో పంజాల ఆంజనేయులు గౌడ్, ఎండి. అఫ్రోజ్ అలీ, తోట మహేష్, దేశం విజయ్, దండెం ప్రభాకర్, కావడపు శివారెడ్డి, కందాటి లక్ష్మారెడ్డి, దండె రవి, మునగాల జంగయ్య, గాండ్ల నాగేష్, పచ్చిమట్ల కృష్ణ, చెవుల కర్ణాకర్‌రెడ్డి, మునిగాల రామదుర్గయ్య, మధు తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

*బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త*

భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజవకర్గాల పోలీసు పరిశీలకుడు విపుల్ కుమార్ బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలోని 100,101 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనతరం టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ఎన్నికల రోజున ఓటర్లకు కల్పించే సౌకా ర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ సత్య నారాయణ, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు.



## ఎస్‌జీఎఫ్ పుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సీహెచ్ తేజు

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15:*



ఈనెల 16, 17 తేదీలలో సూర్యా పేట జిల్లా నడిగూడెంలో జరగనున్న అండర్-14 ఎస్‌జీఎఫ్ పుట్‌బాల్ పోటీలకు హాలియాకి చెందిన చింతల చెర్వు తేజు ఎంపికయ్యాడు. తేజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ చండూరు నందు 9వ తరగతి చదువు తున్నాడు. ఎంపికైన క్రీడాకారుడిని పాఠశాల ప్రిన్సిపాల్, కోచ్ లింగ్యా నాయక్, ఉపాధ్యాయులు అభి నందించారు.

## ఎమ్మెల్యే తనయుని ఆర్థిక సహాయం

*చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:*



చండూరుకు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు తిరందాసు రామచంద్రం (70) మంగళవాంర రాత్రి మృతి చెందాడు. విషయాన్ని బుధవారం చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) సభ్యులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 10వేల రూపాయలను పంపించారు. వాటిని చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మృతుని భార్యకు అందజేశారు. సిపిఎస్ ఆధ్వర్యంలో తగినవిదంగా ఆదుకుంటామని తెలిపారు. అదేవిదంగా కౌన్సిలర్ కోడి వెంకన్న 5వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి అందజేశారు. మరో కౌన్సిలర్ 50కిలోల బియ్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎస్ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ, సంగేపు శ్రీను, వర్కాల విజయ్‌కుమార్, చెరుపల్లి నరేష్, తదితరులు ఉన్నారు.

## నామినేషన్ ఉపసంహారణ

*చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు బిఎస్పీ పార్టీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి తన నామినేషన్ బుధవారం ఉప సంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. తన నామినేషన్ దాఖలు దాఖలు చేసిన నాటినుండి బిఎస్పీ అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్న సమయంలో ఒక్కసారిగా ఆయన నామినేషన్ ఉపసంహరణ విషయం తెలియడంతో నియోజకవర్గ బిఎస్పీ శ్రేణులు ఆంధోళన వ్యక్తం చేశారు.

# దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

*ఆలేరు, నవంబర్ 15, (ప్రభాతవార్త):*
దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే ఉందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులను మోసం చేసాయని కేవలం 500 రూపాయల పిన్షన్ ఇచ్చేవి అన్నారు. ఇప్పుడు కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 4000 రూపాయలు ఇస్తున్న ఘనత వారికే ఉందన్నారు. మళ్లీ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గెలవగానే 6000 రూపాయలు వికలాంగులకు చేస్తున్నామని హామీ ఇచ్చారన్నారు. ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత



మహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపలి చక్రధర్‌రెడ్డి, సంఘం జిల్లా నాయకులు బండ జాంగిర్, ఎండీ ఫయాజ్, నీల రామన్న, గుజ్జ అశోక్, వికలాంగుల తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ డైమండ్ ఇవంజిలికల్ మినిస్ట్రీలో ఘనంగా వార్షికోత్సవం

*పెన్‌పహాడ్, నవంబర్ 15, (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని దూపహాడ్‌లో గ్రేస్ డైమండ్ ఇవాంజెలికల్ మినిస్ట్రీలో ఎనిమిదవ వార్షికోత్సవాన్ని మినిస్ట్రీ ఫౌండర్ రెవ దేవ తోటి జాన్ ప్రకాష్ పద్మారాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ప్రకాష్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధలు అనుసరణీయమని అన్నారు. సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇందులో బాగంగా దంపతుల అన్యోన్యతపై చక్కటి సందేశాన్ని అందించారు. అనంతరం వార్షికోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు పాల్గొని వార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పాల్, కత్తి ఉపేందర్, ప్రబుదాస్, వెంకటేశ్వర్లు, హవేల, క్రిస్టోఫర్, గిద్యోన్, జేమ్స్ ఆనంద్, చిరంజీవి, శ్రీనివాస్, ఆశీర్వాద, జాషువా, యవ్వనస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతతో పత్తి సాగును పెంచాలి

*తిరుమలగిరి, 15నవంబర్, (ప్రభాతవార్త):*
వర్షాధార పంటల్లో ప్రధానమైన పత్తి సాగులో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించి సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తరణ విభాగం సహాయ సంచాలకులు డాక్టర్ స్వర్ణ లతా దేవి అన్నారు మండ లంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం అధిక సాంద్రత పత్తి సాగుపై నిర్వహించిన కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన అనంతరం కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు మెట్ట వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖల ఆర్థిక విభాగం సౌజన్యంతో అధికారులు ,శాస్త్రవేత్తల సహకారంతో అన్నిరకాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో పత్తి సాగు పెరిగిందని అందులో ప్రధానంగా తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో 11లక్షల తేలికపాటి భూముల్లో నూతన పరిశోధకులు అభివృద్ధి చేసిన పత్తి విత్తనాలను విత్తి అధికపల సాయం పొందేలా రైతులను ప్రోత్సహిస్తున్నారు. విశిష్ట అతిథి ఆర్ఏఆర్ఎస్ పాలెం ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పత్తి సాగులో నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టిన రైతాంగం మానవ రహిత సాగుకు ప్రాధాన్యతనిచ్చి నూతన వంగడాలతో అధిక దిగుబడులను సాధించడంతో పాటు పర్యావరణ చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం




ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆముత మాట్లాడుతూ పత్తి దిగుబడులపై రైతులకు వివరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ హెచ్‌ఆర్‌డి మేనేజర్ డాక్టర్ శరత్ చంద్రరెడ్డి మాట్లాడుతూ దేశంలో పత్తి సాగు పెరిగిందని, అందుకు రైతులను ప్రోత్సహించేందుకు తమ సహకారం అంది స్తామన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్ర ం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు, సాగు పెంచేందుకు రైతులకు లాభసాటి పద్ధతులను తెలియజేసేందుకు అవగాహన , శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి లింగయ్య మాట్లాడుతూ ప్రస్తుత వేసం గి సీజన్‌లో వరి పంటల సాగుపై వివరించారు. అంతకుముందు వ్యవసాయ ప్రదర్శనలు వారు వ్యవసాయ పరికరాల పనితీరుపై అవగాహన కల్పించారు. కెవికె ఆధ్వర్యంలో పత్తి ,మిర్చి పంటల సస్యరక్షణపై రూపొందించినవలు అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. పత్తి సాగులో రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, ఎస్.పల్లవి, సాయి కిరణ్, శ్రీధర్, శివప్రసాద్‌లతో పాటు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌తోనే తండాల అభివృద్ధి



*జాజిరెడ్డిగూడెం 15 (ప్రభాతవార్త)*
ప్రజా సంక్షేమం కోసం గ్రామాలు, తండాలు, పట్టణాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపాడు, కొమ్మాల, నాణ్య తండా, లోయపల్లి, కోడూరు, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 500 మంది జనాభా దాటిన తండాలను ప్రత్యేక గ్రామపం చాయతీలుగా మార్చి తండాల రూపురేఖలు మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే సాధ్యమైంద న్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీల నాయకులు, ప్రజలు అభివృద్ధికి గుర్తుకు వస్తాయన్నారు. పల్లె ప్రగతి, హరితహారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సర్కార్ ప్రత్యేక నిధులను అందించడంతో నేడు తండాలు, గ్రామాలు పట్టణాలను త లపి స్తు న్నాయన్నారు. అద్దంల ా సిసి రోడ్లు, ఇం టింటికి నల్లాలు, వీ ధి దీపాలు, శ్మశాన వా టికలు, డంపి ంగ్ యా ర్డు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, హరితహారం మొక్కలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులతో తండాల రూపురేఖలు మారాయన్నారు. 2014కు ముందు తండాలు సాగునీరు లేక మంచినీరు లేక కనీస సదుపాయాలు లేక తండ్లాడే వాళ్లు అన్నారు. కనీస సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. 2014 తర్వాత కెసిఆర్ సిఎం అయ్యాక తండాల తండ్లాట తప్పించారన్నారు. . గిరిజన చిన్నారుల కోసం గురుకులాలను ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. మారుమూల తండాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజలు మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. బంజారాలకు కాంగ్రెస్ చేసింది శూన్యం అన్నారు. ఆ పార్టీని నమ్మితే కర్ణాటక కష్టాలే ఇక్కడ పునరావృతం అవుతాయని అన్నారు. మోసపూరిత హామీలకు అడ్డగ హస్తం పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, సర్పంచ్‌లు జ్యోతిరాణి, వెంకటమ్మ, శాంతమ్మ, మాణిక్యం, ఎంపిటిసిలు భద్రమ్మ రామలింగయ్య, బికునాయక్, సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు గదారి వెంకన్న, నాగు, మోహనచారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



*ఆలేరు, నవంబర్ 15, (ప్రభాతవార్త):*
ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ జంపాల దశరథ ఆధ్వర్యంలో కరపత్రాలతో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని బుధవారం రోజున పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ కుందె సంపత్, సింగల్ డైరెక్టర్ కుర్ర సిద్దులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుర్ర వెంకటేష్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, కార్యదర్శి ముద్దపాక విజయ్, రాయపురం శ్రీనివాస్, వట్టిపల్లి మల్లేష్, రాములు, వస్పరి బాలనర్సయ్య, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు బరిలో 21 మంది అభ్యర్థులు

*ఆలేరు, నవంబర్ 15, (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 31 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించగా సోమవారం రోజు జరిగిన స్క్రూటినీలో 9 మంది తిరస్కరణకు గురయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం చివరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థి సునీత పోటీ నుంచి విమరించుకోగా 21 మంది బరిలో నిలిచారు. వారిలో ఉన్న పదిమంది స్వతంత్ర అభ్యర్థులు కావడం విశేషం, 2018 ఎన్నికల్లో 14 మంది పోటీలో ఉండగా, ఈ సారి మాత్రం 21 మంది బరిలో నిలిచారు. వారి వివరాలు గొంగిడి సునీత, బిఆర్ఎస్, బీర్ల ఐలయ్య కాంగ్రెస్, పడాల శ్రీనివాస్ బిజెపి, కండడి మణిపాల్‌రెడ్డి, గడ్డమీది శ్రావణి, ఏడిఆర్, పెంట రమేస్ బిఎంపీ, పెల్లెపల్లి ప్రహ్లద, బుగ్గ శ్రీకాంత్, విద్యార్థి రాజకీయ పార్టీ, రసాల వినోద్‌కుమార్, శిఖ శ్రీనివాస్, యగ తులసి, పార్టీ, నుచ్చు శివకుమార్, స్వతంత్రులు: కొలిపాక బాలరాజు, గుజ్జుల రామచంద్రారెడ్డి, గున్నా శ్రీదేవి, జలిగాం శ్రీకాంత్, దరావత్ గోపినాయక్, పాలడుగు ఉపేంద్ర, బుక్య గణేష్, మొరిగాడి కృష్ణ, వెల్ల శ్రీనివాస్‌రెడ్డి, నుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

*తిరుమలగిరి, 15నవంబర్, (ప్రభాతవార్త):*
ఈ నెల 30న నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల్లో వినియోగించే పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై బుధవారం జోనల్ అధికారి వెంకట రవీందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల వనరుల కేంద్రం, బెజ్జికల్ ,మర్రిగూడెం పోలింగ్ కేంద్రాలను ఆయ పరిశీలించి అక్కడి వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మంచినీరు.ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ తదితర సౌకర్యాలపై స్థానిక బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు.

## మహాన్నదాన వితరణ కార్యక్రమం ప్రారంభం

*తిరుమలగిరి, 15నవంబర్, (ప్రభాతవార్త):*



హిందువుల పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దా తల సహకారంతో ఏర్పాటు చే సిన మహాన్నదాన వితరణ కా ర్య క్ర మా న్ని బుధవారం మ ండల కేంద్రంలోని సాయి బాబా దేవా లయంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి -కవిత దంపతు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వా హకులు రాంబాబు సహకారంతో కార్తీక మాసంలో అన్నిరకాల మాలధారణ చేసిన స్వాములందరికీ భిక్షను అందజేయనున్నట్లు తెలిపారు. మాలధారణ స్వాములు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అశ్వారావుపేట బరిలో 14 మంది అభ్యర్థులు

**నామినేషన్‌లను ఉపసంహరించుకున్న ఏడుగురు అభ్యర్థులు**

*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* అశ్వారావుపేట నియోజకవర్గ స్థానానికి గాను మొత్తం 23 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లు దాఖలు చేసుకోగా అందులో 2 నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. కాగా 21 మంది అభ్యర్థులు బరిలో ఉండగా





ఉపసంహరణల గడువు ముగిసే నాటికి ఏడుగురు అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉప సంహరించుకున్నారు. నామినేషన్‌లు ఉప సంహరించుకున్న వారిలో తాటి నవీన్, మూడ్ రవిచందర్, వాసం పోలయ్య, అరియం ప్రశాంతన, ఎం కిరణ్, కంగాల కల్లయ్య, సున్నం నాగమణిలు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు తెలిపారు. ఇదిలా ఉండగా ఉప సంహరణల అనంతరం అశ్వారావుపేట ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆర్‌ఓ తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి గాను పోటీలో ఉన్న అభ్యర్థులలో 1. పిట్టల అర్జునరావు (సిపిఎం), 2. జారె ఆదినారాయణ (కాంగ్రెస్), 3. మడకం ప్రసాద్(బహుజన సమాజ్ పార్టీ), 4. మెచ్చా నాగేశ్వరరావు (భారత రాష్ట్ర సమితి), 5. ఊకే రవి (గోడ్వాన దండకారణ్య పార్టీ), 6. కన్నెబోయిన వెంకట నర్సయ్య( గోడ్వాన గణతంత్ర్య పార్టీ, 7. పద్దం వెంకట రమణ ( అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), 8. మనుగొండ వెంకట ముత్యం (భారత చైతన్య యువజన పార్టీ), 9. ముయ్యబోయిన ఉమాదేవి ( జనసేన పార్టీ), 10. ఆంగోతు కృష్ణ




(స్వతంత్ర్య), 11. ఊకే ముక్తేశ్వరరావు (స్వతంత్ర్య), 12. కల్లూరి కిషోర్ (స్వతంత్ర్య), 13. కుంజా నాగమణి (స్వతంత్ర్య), 14. తంబళ్ళ రవి (స్వతంత్ర్య) ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించాలి

*మాడ్గులపల్లి/వేములపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):* ఐకెపి సహకార సంఘాల ఆధ్వర ంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని సత్వరమే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటాలు వేగవ ంతం చేయాలని జిల్లా పౌర సరఫ రాలశాఖ అధికారి వెంక టేశ్వర్లు అధికారులను ఆదేశి ంచారు. బుధ వారం మాడ్గులపల్లి మండలం భీమ నపల్లి , ఆగా మెతూ ర్రు, మాడు ్గలపల్లి, బొమ్మకల్లు, వేములపల్లి మం డలం సల్కునూరు తదితర గ్రామా లలో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కల్పిస్తున్న గిట్టుబాటు ధర, తదితర విషయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లరు ్ల కొర్రీలు పెట్టకుండా సహకరించాలన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హె చ్చ రించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎ ప్పటికప్పుడూ మిల్లర్లకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో డిట ీసిఎస్ జావిద్, ఎపియం నిజామోద్దీన్, సిసి నాగయ్య, సహకార సంఘం అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు

*మిర్యాలగూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త):* ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. మిర్యాలగూడ నియోజకవర్గంలో వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం 23మంది బరిలో ఉన్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల స్క్రూటినీల అనంతరం 33మంది అభ్యర్థులు మిగలగా బుధవారం నాటి ఉపసంహరణ గడువు ముగిసే సరికి 10మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 23మంది బరిలో మిగిలారు. ఉపసంహరణ ప్రక్రియను ఆర్వో కార్యాలయంలో సాధారణ పరిశీలకుడు అవినాష్‌చంపావత్(ఐఎఎస్), వ్యయ పరిశీలకుడు, డిఎం నింజే(ఐఆర్ఎస్) పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. జూలకంటి రంగారెడ్డి(సిపిఐఎం), న ల్లమోతు భాస్కం ్రావు(బిఆర్ఎస్), బత్తుల లక్ష్మారెడ్డి(కాంగ్రెస్) ,సాధినేని శ్రీనివా స్‌రావు(బిజెపి), పి.అశో క్‌రె డ్డి(జ నశంఖారావం), కోల సైదులు (ప్రజావాణి), వస్కుల గోపి(ఎంసిపిఐయు), తరి ఎల్లయ్య(ధ ర్మసమా జ్‌పార్టీ), దేవులపల్లి కార్తీక్ రాజు(నవరంగ్‌కాంగ్రెస్), నందిపాటి జానయ్య(తెలంగాణసకలజనులపార్టీ), పెద్ద అంజయ్య వజ్జగిరి(బ హుజన ముక్తి),బొడ్డువెంకటేశ్వర్లు( ారతచై తన్యయువజన), కుక్కదాల మనోజ్‌కుమార్(విద్యార్థులరాజకీయపార్టీ), బంటు రవి(పిరమిడ్‌పార్టీ ఆఫ్‌ఇండ ియా), ఇండిపెండెంట్‌గా అభ్యర్థులుగా గుండ్రెడి జనార్ధన్‌రెడ్డి, పగడాల ఎల్లయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి, బాలుసాని కృష్ణయ్య, మట్టపల్లి అంకుల్మ, మల్లిడి వెంకటరామారెడ్డి, మహేశ్వరం చిరంజీవి, సయ్యద్ ఫరూక్, సైదాలావూరిలు బరిలో ఉన్నట్లు ప్రకటించారు.

# రామానుజాచార్యుల సేవలు చిరస్మరణీయం

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 15 (ప్రభాతవార్త):* జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత ముదుంబై రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. బుధవారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్‌లో జరిగిన రామానుజాచార్యుల పరమపదోత్సవ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యారంగంతో పాటు లయన్స్‌క్లబ్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ఎనలేని సేవలందించిన భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజాభివృద్ది కొరకు నిరంతరం పరితపించే ఆయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపి వైస్‌చైర్మన్ కూందరు వీరకోటిరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రామానుజాచార్యులు సేవలు మరవలేనివి: ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,దివంగత ముదుంబై రామానుచార్యులు చేసిన సేవలు మరువలేనివని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. పట్టణంలోని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో బృందావన్‌గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రామానుచార్యులు పరమపదోత్స వ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో సేవలందించడంతో పాటు సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం పరితపించేవారన్నారు.




## వన సమారాధన పోస్టర్ ఆవిష్కరించిన సిఐ



*అశ్వారావుపేట రూరల్, నవంబరన 15 (ప్రభాతవార్త):* కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని మండల పరిధిలోని వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించతలపెట్టిన కారీక వనభోజనాలకు సంబంధించిన పోస్టర్‌ను సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. వన సమారాధన 9వ వార్షికోత్సవం పురష్కరించుకొని ఈనెల 26వ తేది ఆదివారం ఆలయంలో కార్తీక వన సమారాధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిని ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలి రావాలి



*దమ్మపేట, నవంబర్ 15 (ప్రభాతవార్త):* ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సభకు మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోశాధికారి కొలికపోగు కాంతారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ పిలుపులో బాగంగా హైదరాబాద్ క్లాసిక్ గార్డెన్ కంటోన్మెంట్‌లో జరిగే సభకు కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరౌతున్నారని కావున ప్రతీ ఒక్కరూ డ్రెస్ కోడ్ పాటించి సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు

## మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

*తుర్కపల్లి (ప్రభాతవార్త):* తుర్కపల్లి మండలం మున్నూరు కాపు సంఘం మండల కమిటీని బుధవారం జిల్లా అధ్యక్షుడు సుంకరి సెట్టయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఆకుల బాలరాజ్, ఉపాధ్యక్షులుగా పలుగుల ప్రేమ్ కుమార్, మాడిశెట్టి సురేందర్, ప్రచార కార్యదర్శిగా కొన్ని దుర్గాసులు, కార్యదర్శులుగా పి.సతీష్ కుమార్, పలుగుల రజిని కుమార్, సహాయ కార్యదర్శిగా గడ్డి రవి, లక్కాకుల నరసింహులు, కోశాధికారిగా సింగం వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి జిల్లా అధ్యక్షుడు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పలుగుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు గోనే ప్రకాష్ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి

*తుర్కపల్లి (ప్రభాతవార్త):* తుర్కపల్లి మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో మండలంలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు అభివృద్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డితోనే సాధ్యం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు రాజీనామా చేసి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటి తొమ్మిదో వార్డు నుంచి దండబోయిన అనిల్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ సిపిఐ ఆధ్వర్యంలో సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గుండాల మండలం మాసానిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేశారు. ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామం నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బొమ్మలారామారం మండల కేంద్రం నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై విస్తృతప్రచారం

మోత్కూరు ప్రభాతవార్త:



పాటిమట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో పూజ చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహా రెడ్డి, సర్పంచ్ దండేబోయిన మల్లేష్, గ్రామ శాక అధ్యక్షులు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరాగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గణగాని రాజేష్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి, బండ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ కారుకే వేయాలే ఓటు

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్ర చారంలో భాగంగా బుధవారం రాజాపేట మండల కేంద్రంలో అవ్వ పింఛన్ వస్తుందా అని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కారదర్శి సట్టు తిరుమలేష అడగగా ప్రతినెల నెల పింఛన్ వస్తుంది బిడ్డ అంటూ ఎంతో మురిసిపోతూ సమాధానం చెప్పింది. మరి ఓటు ఎవరికి వేస్తావు అనగా ఇంకెవరికి వేస్తాను బిడ్డా నా పెద్దకొడుకు కేసీఆర్ కారు గుర్తుపై వేస్తానని చెప్పింది. మరోసారి ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి 50వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇలా సట్టు తిరుమలేశ తనదైనప శైలిలో ప్రతి ఓటరును కలుస్తూ ప్రేమతో పలకరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ విషయంపై నియోజకవర్గంలో సట్టు తిరుమలేశకు ప్రత్యేక గుర్తింపు, అభినందనలు వస్తున్నాయి.

## భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ

భువనగిరి ప్రభాతవార్త:



పట్టణంలో గోవర్ధన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపునూరి నాగభూషణం స్వగృహంలో ప్రత్యేకంగా శోభాయ మానంగా ఏర్పాటు చేసిన గోవర్ధన పూజ కార్యక్రమం అనేక మంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. హరే రామ హరే కృష్ణ ధర్మ ప్రచారక్ భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటటు చౌళ్ళరామారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల అబ్జర్వర్ ఐఎఎస్ అధికారి బాలకిషన్ ముండా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ నాగరాజు, ఎంపిఓ ప్రేమ, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచారంలో గొంగిడి సునీత కూతుళ్ళు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మండలంలోని చాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతుళ్ళు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి శ్రీధర్ రెడ్డి, ఆత్మకూర్ పిఎసిఎస్ డైరెక్టర్ మహమ్మద్, బిఆర్ఎస్ నాయకులు మల్గ సిద్ధులు, ముస్త్యాల సుదర్శన్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన రఘునాధపురం జేఏసీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా 100వ రోజు లక్ష్మి నరసింహ స్వామి పాదల నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేపట్టినందుకు రాజాపేట పోలీసులు నమోదు చేసిన కేసులో భాగంగా బుధవారం కోర్టుకు మండల సాధన కమిటీ సభ్యులు 16 మబంది ఆలేరు కోర్టు మేజిస్ట్రేట్స్ ముందు హాజరయ్యారు. తిరిగి జనవరి 24వ తేదీన వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్రవణ్, పల్లె ప్రవీణ్, బుడిగే పెంటయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కటకం వెంకటేష్, గంజి పాండు, నల్ల అశోక్, బింగి పాండు, కటకం నగేష్, డొంకేనా మహేందర్, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బత్తాం భలరాజు, బల్ల మురళి తదితరులు ఉన్నారు.




## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి...

కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటరుకు కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమ పాఠశాల ప్రదానోపాధ్యాయులు నామా నాయక్ బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఖమ్మం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశానుసారంగా విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం మనకు కల్పించిన ఓటును డబ్బు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా వినియోగించుకోవాలన్నారు. కుల,మత జాతి, భాష అనే బేదం లేకుండా పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు ప్రాముఖ్యత అనే ఆంశం మీద వ్యాసరచన చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి నారాయణ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు మదన్‌లాల్ నివాళులు



వైరా,నవంబర్15,ప్రభాతవార్త:

వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో చప్పిడి వెంకటేశ్వర్లు బుధవారం హార్ట్‌ఎటాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బానోతు మదన్‌లాల్ వారి గృహానికి వెళ్లి చప్పిడి వెంకటేశ్వర్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు వితరణ



వైరా,నవంబర్15,ప్రభాతవార్త:

వైరా కళావేదిక తల్లపురెడ్డి వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కొండకొడిమ, ఖానాపురం, గొల్లెనపాడు, వల్లాపురం, అష్ణగుర్తి, గోవిందాపురం, గన్నవరం ప్రాథమిక యుపిఎస్ స్కూల్‌లో పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు అందించినందుకు గాను గొల్లెనపాడు ఉపాధ్యాయులు కృతజ్ఞతగా వారికి శాలువా కప్పి సన్మానించారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రం నుండి గట్టు సింగారంకు వెళ్లే రహదారిలో పోలీసులు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 8.26 లీటర్ల అక్రమ మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని మోత్కూర్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

# సత్తుపల్లి బరిలో 23 మంది

**- విత్‌డ్రా చేసుకున్న ఇద్దరు వ్యక్తులు -అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన ఆర్‌వో**

*సత్తుపల్లి,నవంబర్ 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు 25 మంది నామినేషన్లు దాఖలు చేయగా,

బుధవారం విత్‌డ్రా సమయానికి ఇద్దరు వ్యక్తులు నామినేషన్లు విత్ డ్రా చేసుకోవడంతో సత్తుపల్లి నియోజకవర్గ బరిలో 23 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విత్‌డ్రా అనంతరం మిగిలిన అభ్యర్థులకు బుధవారం సాయంత్రం ఆయా రాజకీయ పార్టీలకు చెందిన



గుర్తులను కేటాయించగా, మిగిలిన స్వతంత్రం అభ్యర్థులకు అక్షర క్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి గుర్తులు కేటాయించారు. రంగంలో 13 మంది వ్యక్తులు వివిధ పార్టీలకు చెందిన వారుకాగా, మిగతా 10 మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్నారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ దిగువ తెలిపిన వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుర్తులు కేటాయించారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కు చెందిన తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కారు గుర్తు కేటాయించగా, సీపీఐ, తెలుగుదేశం, వైఎస్ఆర్‌టిపి పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. మట్టా రాఘమయి దయానంద్‌కు జాతీయ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం ను కేటాయించారు. జనసేన బలపరిచిన భారతీయ జనతాపార్టీ అభ్యర్థి నంబూరి రామిలింగేశ్వరరావుకు కమలం గుర్తు, సీపిఎం పార్టీ నుండి మాచర్ల భారతికి సుత్తీ కొడవలి గుర్తు, పిరమిడ్‌పార్టీ ఆఫ్ ఇండియా నుండి ఆకుల బాలుకి ఫ్లూట్ గుర్తు, మనతెలంగాణ రాష్ట్ర సమైఖ్య పార్టీ నుండి నారపోగు ప్రసాద్ బాబుకు కెమెరా గుర్తు, సకల జనుల పార్టీ నుండి కె. బాల ప్రసాద్‌కు ఓడ గుర్తును, బహుజన ముక్తి పార్టీ నుండి మిక్కిలి గాంధీకి మంచం గుర్తు, ధర్మ సమాజ్ పార్టీ నుండి మేడి బసవయ్య బ్యాటరీ లైట్, అజాద్ సమాజ్ పార్టీ నుండి మోదుగ చలపతిరావుకు కెటిల్ గుర్తును కేటాయించారు. మిగతా 10 మంది రంగంలో ఉన్న స్వతంత్ర అ భ్యర్థులకు వివిధ రకాల గుర్తులను ఎన్నికల అధికారి కేటాయించడం జరిగింది. గద్దల సుబ్బారావు, అద్దంకి అనీల్ అనే ఇద్దరు వ్యక్తులు తమ నామినేషన్లను స్వయంగా విత్‌డ్రా చేసుకున్నారు. ఎన్నికల బరిలో ఉన్న మొత్తం 23 మంది అభ్యర్థులు రంగంలో ఉండగా, వీరందరికీ కేటాయించిన గుర్తులను నోటీస్‌బోర్డులో పెట్టడం జరిగింది. నామినేషన్ల విత్‌డ్రా బుదవారం చివరి రోజు కావడంతో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు జాగ్రత్తగా కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, సీఐ జె. మెహన్‌బాబులు పోలీస్ సిబ్బందితో గట్టి భద్రతా ఏర్పాటు చేశారు.

# మా పాపను ఆదుకోండి....!

**- పసి ప్రాయంలోనే షుగర్ వ్యాధితో అల్లాడుతున్న చిన్నారి**
**- ఆర్థిక వ్యవస్థతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు**
**- కుమార్తె వైద్యం కోసం దాతల వైపు ఎదురుచూపులు...**



*కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

అభం శుభం తెలియని ఆరేళ్ళ చిన్నారి. అల్లారు ముద్దుగా ఆడుకోవాల్సిన పసిప్రాయం. తనకు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. నీరసంతో నడవలేక మంచానికే పరిమితమైన వైనం. ఉన్నట్లుండి తన కూతురు ఆరరోగ్యం క్షీణించిపోవడంతో భయాందోళనలతో హాస్పటల్ వైపు పరుగులు పెట్టిన తల్లిదండ్రులు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామ పంచాయితీకి చెంది నల్లగట్ల ప్రభాకర్, రమ్య దంపతుల కుమార్తె నదియ గత ఐదు నెలల క్రితం ఆరోగ్యవంతంగా అందరి పిల్లల ఆడుకుంటూ తిరిగేదని, ఉన్నట్లుండి రోజు రోజుకి ఆరోగ్యం క్షీణించి బక్క చిక్కిపోవడంతో ఏమైందోనని హాస్పటల్‌కి తీసుకెళ్ళమని అక్కడి డాక్టర్లు చెప్పిన విషయంతో దిగ్భ్రాంతికి గురయ్యారని తల్లిదండ్రులు తెలియజేశారు. ఆరు సంవత్సరాల పాపకి 600 షుగర్ ఉందంటే దాదాపు కోమాలోకి వెళ్ళే స్థితి. ఏకంగా ఇన్సులిన్ వాడే స్టేజి. అసలే రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం వారిది. పొట్టకూటి కోసం చంటి పిల్లలను చంకన వేసుకుని హైద్రాబాద్‌లో రోజు వారి కూలి పనులు చేసుకుంటున్నారు. తమ బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో కూలి చేసి దాచుకున్న డబ్బులు, తెలిసిన వారి దగ్గర చేసిన అప్పులతో వైద్యం చేయించారు. రెండు లక్షల పైనే ఖర్చు చేసినప్పటికీ కూతురి ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో హైద్రాబాద్‌లో వైద్యం చేయించలేక స్వగ్రామమైన యర్రబోయినపల్లికి వచ్చారు. పక్కనే ఉన్న తిరువూరులో ఓ ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించారు. డబ్బులు లేకపోయినా అప్పులు చేసి వైద్యం చేస్తున్నప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడంతో ఆందోళనతో ఉన్న తల్లిదండ్రులకు విజయవాడలో ఓ ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం చేయిస్తే తన కూతురు బాగుపడుతుందని తెలిసిన వారి ద్వారా సమాచారం మేరకు విజయవాడ తీసుకువెళ్ళి వైద్యం చేయించారు. డాక్టర్లు వైద్యం ప్రారంభించి ఖచ్చితంగా వారానికి ఒకసారి వైద్యం చేయించుకోవాలని సూచించడంతో డబ్బులు లేక ఏం చేయాలనే ఆలోచనతో దిగాలుగా ఉన్నారు. తన కూతురిని బ్రతికించుకునే ప్రయత్నంలో తెలిసిన వారి దగ్గర నుంచి దాదాపు అందరి దగ్గర అప్పులు చేశారు. అడగడానికి కూడా ఎవరూ లేకపోవడంతో వైద్యం చేయించడానికి సతమతమవుతున్నారు. తన కూతురుని ఎవరైనా దాతలు ఆదుకుంటే వారికి ఋణపడి ఉంటానని వేడుకుంటున్నారు. డబ్బులు లేక కూతురు ఆరోగ్యాన్ని కాపాడుకోలేని దీన స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఆ చిన్నారిని ఆదుకోవాలని వేడుకుందాం.

## 16 నుండి ఓటర్ స్లిప్‌ల పంపిణీ

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*

ఈ నెల 16నుండి జిల్లాలోని డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోని ఓటర్లందరికి ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో సంబందిత రిటర్నింగ్ అధికారి నాయకత్వంలో సెక్టోరల్ అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో బిఎల్‌వోల ద్వారా ప్రతి ఓటరుకు చేరే విధంగా ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కోసం జిల్లా పౌరసరఫరాల అధికారి బి.రాజేందర్ సెల్.నెం.8008537939ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

## ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సాముండా

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*

ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సాముండా అని గిరిజన సామాజిక చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం బిర్సాముండా జయంతిలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. జార్ఖండ్ రాష్ట్రంలోని పులిహట్ అడవి ప్రాంతంలో జన్మించిన బిర్సా ముండా చిన్నతనం నుండే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాడన్నారు. జార్ఖండ్, ఒడిస్సా, బిహార్, మధ్యప్రదేశ్, చత్తీసఘడ్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులను ఏకం చేసి సాయుధపోరాటాలు నిర్వహించిన యెదుడని కొనియాడారు. భూమి, భూక్తి, గిరిజనుల విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని తెలిపారు.




## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎలక్షన్ అబ్జర్వర్



*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*

తల్లాడ మండలం నుంచి వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ అబ్జర్వర్, సీనియర్ ఐఏఎస్ అధికారి సత్యేంద్రసింగ్ పరిశీలించారు. తల్లాడ, మల్లారం, అన్నారుగూడెం, బాలపేట, గోపాలపేట, నారాయణపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్



అధికారి వి. రవికుమార్, కొండపల్లి శ్రీదేవిలతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు విద్యుత్, ర్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాలైన అన్నారుగూడెం, గోపాలపేట, మల్లారం గ్రామాల్లో ఏమైనా ఘర్షణలు జరిగే అవకాశాలు ఉన్నాయా అని తహశీల్దార్ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. గ్రామాల్లో ఏమైనా ఫిర్యాదులుంటే అధికారులతో పాటు రాజకీయ పార్టీ నాయకులకు కూడా తనకు ఫోన్ చేయాలని తన ఫోన్ నెంబర్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఎండి. తాజుద్దీన్, ఎం. అశోక్, ఎఎస్ఓ తిరుపతిరావు, గిర్దావర్ భాస్కర్ పలువురు బిఎల్వోలు, పంచాయితీ కార్యదర్శి పి. వేణు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో అయ్యప్పలు శబరిమలైకు వెళుతుండగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్పల దీక్ష అనంతరం అయ్యప్పలు పెద్ద సంఖ్యలో శబరిమలైకు వెళుతుండగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనయులు భార్గవ్ తేజలతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్తారెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటి నుండి ముగ్గురు నామినేషన్లు ఉపసంహారణ

*మరిపెడ, నవంబర్15, ప్రభాతవార్త*

స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ నుండి ముగ్గురు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహరావు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఎమ్మెల్యే బరిలో మొత్తం 19మంది నామినేషన్‌లు వేయగా 4నామినేషన్‌లు తిరస్కరణకు గురికాగా బుధవారం స్వతంత్ర అభ్యర్థులు మాలోతు నెహ్రూనాయక్, చారు మంజుధర్, భూక్య బాలాజీలు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందినటువంటి విద్యార్థులు ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులకు తప్పనిసరియని, అందులో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి.సహస్ర 8వ తరగతి, ఎన్.నిషితాల్ 8వ తరగతి బాలల అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు కె.రిషి రెడ్డి 7వ తరగతి, పి.శ్రీయాన్ష 8వ తరగతి, డి.శ్రేయన్ 8వ తరగతి అసమాన ప్రతిభను కనబర్చి త్వరలో మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం హర్షించదగ్గ విషయమని, విజేతలకు పుష్పగుచ్ఛలతో పాటు అర్హత పత్రాలను ప్రధానం చేసి, జాతీయ స్థాయి సైతం ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓఎల్ఎల్ స్కిల్ టైటాన్ గ్రాండ్ ఫైనల్ గోల్డెన్ టికెట్ గెలుచుకున్న పారమిత విద్యార్థిని



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలో ఆమె చేసిన కృషికి ఓఎల్ఎల్ సీఎన్ఎన్ టీవీ 18 స్కిల్ టైటాన్ 2023 గ్రాండ్ ఫినాలేలో పాల్గొనేందుకు ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ టిక్కెట్‌ను గెలుచుకుందని, ఈ కార్యక్రమానికి దేశం మొత్తం నుండి 8 మంది ఎంపికవ్వగా తెలంగాణ నుండి శుభశ్రీ ఒక్కతే ఎంపికయ్యిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. గ్రాండ్ ఫినాలే నవంబర్ 17 నుండి 18 వరకు ముంబైలోని సీఎన్ఎన్ టీవీ 18 స్టూడియో హెడ్ క్వార్టర్‌లో జరుగుతుందని, ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని నెటవర్క్ 18 మీడియా గ్రూప్, ఓఎల్ఎల్ కంపెనీ సహకారంతో గ్రాండ్ ఫినాలే నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు సీఎన్ఎన్ టీవీ 18 స్కిల్ ట్యాంక్ గ్రాండ్ ఫినాల్‌కు ఎంపికైన శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా, నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి






**- రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి**
**- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,నైతికంగా,నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.బుధవారం రోజున ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల పరిశీలకులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు భయం లేకుండా,ప్రలోభాలకు లొంగకుండా,వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా నిర్భయంగా ఓటు వేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు వివరించాలని సూచించారు. డబ్బు, మద్యం, బహుమతులు తదితర ఏ రూపేనా తీసుకున్నా,ఇచ్చినా వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని అన్నారు. జిల్లాలో ఈనెల10వ తేది నాటికి 6,99,203 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 3,37,919 పురుషులు,3,61,254 మంది మహిళలు, 30 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని తెలిపారు.జిల్లాలో 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,అందులో కోరుట్ల నియోజకవర్గంల్లో 262,జగిత్యాల నియోజకవర్గంలో 254,ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగా,ఇతర పార్టీలకు సంబంధిత ధర చెల్లించినవో జాబితాను అందజేస్తామని తెలిపారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సువిధ యాప్ ద్వారా రాజకీయ పార్టీలు ప్రచార,ఇతర అనుమతులకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సి విజిల్ యాప్ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.ప్రచార కరపత్రాలు,పోస్టర్లు,స్టిక్కర్లు,ఫ్లెక్సీలు,తదితర ప్రచారానికి సంబంధించిన వాటికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 64 నామినేషన్లు రావడం జరిగిందని,ఇందులో కోరుట్లలో 25,జగిత్యాలలో 21,ధర్మపురిలో 18 నామినేషన్లు రావడం జరిగిందని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలో పలు కారణాల వల్ల 5 నామినేషన్లు రిజెక్టు కావడం జరిగిందని,ఒక నామినేషన్ అభ్యర్థి ఉపసంహరించుకోవడం జరిగిందని,జగిత్యాలలో 2 నామినేషన్లు పరిశీలనలో తొలగించడం జరిగిందని వివరించారు.పార్టీల ప్రతినిధులకు కరదీపికలను ప్రవర్తన నియమావళి,తదితర ఎన్నికలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు.అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఏ రోజుకు ఆ రోజు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని,10 వేల రూపాయలలోపు లావాదేవీలను నగదుగాను,10 వేలకు రూపాయలకు మించి జరుపు లావాదేవీలను డిజిటల్ పద్ధతిలో నిర్వహించాలని పేర్కొన్నారు.అభ్యర్థులు వారికి సంబంధించిన క్రిమినల్ కేసుల వివరాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 3 సార్లు తప్పనిసరిగా ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలో 221 మంది సర్వీస్ ఓటర్లకు ఇటిపిబిఎస్ రూపంలో పంపడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఫారం-12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.80 ఏళ్లకు పైబడిన వయోవృద్ధులకు,40 శాతం పైబడిన దివ్యాంగులకు ఇంటి నుండే ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఫారం-12 డి ద్వారా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ఓటరు సహకార పత్రాలను,ఓటరు గైడ్‌లను నేటి నుండి ఈనెల 25 వరకు బూత్‌స్థాయి అధికారుల ద్వారా పంపిణీ చేస్తూ ఆయా ఓటర్ల సంతకాలను రిజిస్టర్లో తీసుకోవడంతో పాటు ఆ ఇంటిలో ఓటర్ల వివరాలు, మరణించిన, శాశ్వతంగా, వెళ్లిపోయినా వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులకు ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే 1950, టోల్‌ఫ్రీ నెంబర్ 18004257620, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని అన్నారు.జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువబడిన నాటి నుండి జిల్లా యంత్రాంగం ఎన్నికల విధులను నిర్వహిస్తున్నదని, ఏదైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే తెలియ జేయవచ్చని అన్నారు. వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ మాట్లాడుతూ అభ్యర్థి ప్రచారానికి సంబంధించిన ఖర్చుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, సుధీర్, రఘువరన్, శ్రీనివాస్, భీమ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్, తిరుపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:* ఈ నెల 16వ తేదీన ముజ్జుగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ నందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ కే.రామారావు బుధవారం తెలిపారు. ముజ్జుగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ లోని 3.15 ఎం.వి.ఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి వేరొక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసే మార్పిడి పనులు ఉన్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని గువ్వలగూడెం, ఆచార్లగూడెం,ముజ్జుగూడెం,అనాసాగరం, సదాశివపురం, నేలకొండపల్లిలోఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు చెప్పారు.

# రాజకీయ.. పాలి.. పగ

**- పంతం నీదా... నాదా.. ఆ అభ్యర్థిని ఓడించేందుకు వందకోట్లయిన ఖర్చు చేస్తా..?**
**- అర్థరాత్రి రహస్య సమావేశాలు**




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తరాలు మారిన.. రాజకీయంగా పాలి పగలు వల్లెలో అంతరించి పోవడం లేదు.. తాతలు పోయారు.. తండ్రులు పోతున్నారు.. మూడోతరానికి వచ్చింది.. అయిన ఆ గ్రామంలో రాజకీయంగా ఆ పాలి పగలు.. పొగసూరుతునే ఉన్నాయి.. పూర్తి వివరాల్లోకి వెళ్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఒక గ్రామంలో మూడు తరాలుగా ఆ వంశంలో ఏ పగలు.. ఏ ద్వేషాలు ఆనాడు ఏం చోటు చేసుకున్నాయో.. ఎవరి మనస్సులు గాయపడ్డాయో.. ఆకాలం వారికి తెలుసు.. ఈనాడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఆ అభ్యర్థిని ఎంత ఖర్చు అయిన పర్వాలేదు.. ఓడించి తీరాలి.. అదే పంతం.. అదే పగ.. కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం నియోజకవర్గంలోని ఒక రహస్య ప్రదేశంలో పేరు మోసిన ఒక ప్రజా ప్రతినిధి, మరోక లెజెండర్‌గా పేరుగాంచిన మరో కింగ్ మేకర్ నిన్న మొన్నటి వరకు ఒక రాజకీయ పార్టీని భుజాన వేసుకుని, ఆ పార్టీని గెలిపించడానికి తన వంతుగా సాయశక్తుల కృషి చేసారు. ఎక్కడ పొరబుచ్చాలు వచ్చాయో.. ఏమో కానీ, ఎవ్వరికి ఊహించని విధంగా మరో రాజకీయ పార్టీ అభ్యర్థి ఆయన గడప తొక్కి రాజకీయంగా సహకారం ఆశించడంతో, అక్కడ అనేక రాజకీయ కోణాలు చోటు చేసుకున్నాయి. ఆ ఇద్దరి అతిరథ మహారథుల కలయికలో పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు క్రియాశీల నాయకులు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆయన ఈ నియోజకవర్గానికి ఒక లెజెండర్ గానే.. ఆశించే వారికి అడిగినంత సహాయం చేసేవాడే.. కానీ, ఆ మూడు తరాల పగలు.. ప్రతికారాలు ఏం ఉన్నాయో.. కానీ, రాజకీయంగా ఒక పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించి తీరాలన్న తపన.. ఆ కసి.. వంద కోట్లయిన ఖర్చు చేస్తానన్న ఆ మాటలు నియోజకవర్గంలో శికార్లు.. పుకార్లు చేస్తున్నాయి..? ఇంతకి ఈ రాజకీయ దిగ్గజాలు కేవలం రాజకీయంగా గెలుపు ఓటముల కోసమే.. వారు బేటి అయ్యారు. ఈ సన్నివేశంలో కత్తులు.. ఖడ్గాలు.. తుపాకులు.. రక్తపు మరకలు.. దాడులు ప్రతిదాడులు ఏమి లేవు.. కేవలం కనుచూపుతోనే ఆ అభ్యర్థి రాజకీయంగా ఓటమిపాలు అవడమే ఆ ఇరువురి నేతల లక్ష్యమటా.. బహుశా ఇలాంటి రాజకీయాలు కడప జిల్లా పులివెందుల ప్రాంతంలో ఉంటాయో.. ఉండవో.. తెలిదు.. ఇక్కడ మాత్రం రాత్రి 10గంటల వరకు ఒక రాజకీయ పార్టీ, అర్థరాత్రి 12గంటల తర్వాత మరో పార్టీ. ఇక్కడ పార్టీలు మారుతున్నాయి.. పంతాలు.. ప్రతికారాలు మాత్రం మారడంలేదు.. అలాంటి రాజకీయ కక్షల కారపణ్యాలు, కొట్టుకోవడాలు, చంపుకోవడాలు.. హుజురాబాద్ రాజకీయ చరిత్రలోనే లేదు.. ఇంతకి ఆ లెజెండర్ ఎమ్మెల్యే అభ్యర్థి కాదు.. రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి అవుతాడో కాదో.. తెలియదు. కానీ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలలో జరిగి తీరాల్సింది ఆ అభ్యర్థి ఓటమి.. ఈ విషయంపై సర్వత్ర చర్చ జరుగుతుంది. పోటీలో ఉన్న 22 మంది అభ్యర్థులలో ఎవరు గెలిచిన పర్వాలేదు.. ఆ ఒక్కడు గెలవకూడదని, ఆ ఇరువురు నేతల రహస్య మంతనాలట.. ఇంతకి వారు సాధించేది ఎంటి..? ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటు ఎక్కువ వచ్చిన వారు విజేత.. ఒక్క ఓటు తక్కువ వచ్చిన వారు పారాజితుడు.. ఇది భారతీయ చట్టం. ఆ ఒక్క వ్యక్తిని ఓడించడంలో వారు పొందే ఆనందం ఏమిటి..? ఓటమి... గెలుపు అనేది ప్రజల దయ.. భగవంతుని దయ.. ఆ ఒక్కడిని ఓడించడానికి ఇంత రాజకీయాలు అవసరమంటారా..? వంద కోట్ల రూపాయలు ఖర్చు చేయవల్సిన అవసరం ఉంటదారా.. నియోజకవర్గ అభివృద్ధికి వందకోట్లు దానం ఇస్తే.. ప్రజలు జీవితాంతం తలుచుకుంటారు.. నీ ప్రాంతంగా భావిస్తున్న హుజురాబాద్ అభివృద్ధి చెందుతుంది. ఇంతకీ హుజురాబాద్‌లో రానున్న 15రోజుల్లో ఏం జరగబోతుందో.. చెప్పలేని రాజకీయ రంగులు పులుముకుంటున్నాయి. పంతం నీదా..? నాదా..? అనే పంతాలు పట్టింపులు వద్దే వద్దు.. ప్రజల ఆశీస్సులు ఉంటేనే నాయకులు అవుతారు. 2021 అక్టోబర్ ఉప ఎన్నిక కంటే ఇప్పుడు జరుగుతున్న ఈ సాధారణ ఎన్నిక అంత గొప్ప ఖర్చుతో కూడినదా..? అందులో ఇసుమంతైన కాదు.. ఆనాడు అన్ని రాజకీయ పార్టీలు పెట్టిన ఖర్చు బ్రిటిష్ పార్లమెంట్ ఎన్నికలు పెడితే ఎంత ఖర్చు అవుతుందో.. అంత ఖర్చు అవుతుందని రాజకీయ విశ్లేషకులు ఆనాడే తేటతెల్లం చేసారు. మన నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని మనమందరం కోరుకుందాం.




## పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**జూలూరుపాడు, నవంబర్ 15 – ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోవాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బుధవారం జూలూరుపాడు సీఐ ఎనివాస్, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కులదీప్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లను ఎవరైనా ప్రలోభపెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన పోలీసే యాప్‌లను ఉపయోగిం చుకోవాలని అన్నారు. అదే విధంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు వృద్దులు, వికలాంగులు ఎవరైనా పోలింగ్ బూత్‌లో వద్దకు రాలేని పరిస్థి తుల్లో ఉంటే రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇవ్వాలని , అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూ రుపాడు, అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ మండలాలకు సంబంధించిన ఎస్సైలు పురుషోత్తం, రవి, షాహినలతో పాటు సీఆర్పీఎఫ్ సీఐలు, ఎస్సైలు, సేథ్తానిక ఏఎస్సై తిరుపతిరావు, హెచ్‌సీ శివాజీ, గణేష్ దయానంద్, సిబ్బంది సూర్యం, రవి రామకృష్ణ పాల్గొన్నారు.

## తుమ్మల జన్మదిన వేడుకలు జరిపిన వడ్డెబోయిన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం 25వ డివిజన్‌లో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు జన్మదినం సందర్భంగా ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకన్నో జరుపుకోవాలని కోరుతూ బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. తుమ్మల గెలుపు కోసం కాంగ్రెస్ గడపగడప ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు పరిచే హామీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, కొత్త సీతారాములు, శిరంశెట్టి వేను, గజ్జి సూర్యనారాయణ, అనంతుల నరసింహరావు, డివిజన్ ఇంచార్జ్ తుమ్మూరు రామిరెడ్డి, సినియర్ నాయకులు మదులాఘర్ ఈశ్వర్ లింగం, వెంకట నారాయణ, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, ప్రచార కార్యదర్శి అనిశెట్టి గిరిబాబు, ఎస్‌కే.ఖాజా, కందికోండు శ్రీను, మహ్మద్ జానీ, బచ్చు మధు, మహిళ నాయకులు పంది బ్యూలా, పంది రయ్యా, హేమలత, యశోద, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 15, ప్రభాతవార్త ః**

స్వేచ్ఛ, న్యాయబద్ధ, ప్రశాంత ఎన్నికలు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో నిఘా కళ్ళు, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 1456 పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి గొడవలు జరగకుండా ఉండేలా, ఎప్పటికప్పుడు పోలింగ్ సరళజతో పాటు, నిరంతర పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వెబ్ కాస్టింగ్‌తో తక్షణ స్పందన, చర్యలకు అవకాశం కలుగుతుందని, డబ్బు, మద్యం పంపిణీ చేసే వారిపై పోలీసులు నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో అక్రమాల అడ్డుకట్టకు వెబ్ కాస్టింగ్ దోహదపడుతుందన్నారు. వీడియో రికార్డింగ్ ద్వారా నింధితుల గుర్తింపు చర్యలకు చేపట్టవచ్చన్నారు. వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో అధికారులు నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



**చుంచుపల్లి, నవంబర్ 15 – ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తేదీన జరగనున్న రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కమల్ కిషోర్ సోన్ చుంచుపల్లి మండలంలోని పెనగడపలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలు, రుద్రంపూర్ లోని మూడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి పోలింగ్ బూత్‌ల వారీగా మొత్తం ఎన్ని ఓట్లు ఇందులో స్త్రీలు, పురుషులు, గత ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత అని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఏవో రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

**కొత్తగూడెం, నవంబర్ 15 – ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ అన్నారు. బుధవారం కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలో ఉన్న వేపలగడనడ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివానయంగులు, వయోవృద్దుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలి

**- డీఎంహెచ్‌వో జేవీఎల్ శిరీష**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 – ప్రభాతవార్త:



జిల్లాలో ఎక్కడైతే అబార్షన్ రేటు, ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న ఏరియాల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జేవీఎల్ శిరీష అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కొత్తగూడెం ఐడీవోసీ కార్యాలయంలో బుధశారం పీసీపీఎన్‌డీటీ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా అడ్వైజరీ కమిటీలో ఆరు కొత్తగా నియమించిన స్కానింగ్ సెంటర్లు, నాలుగు రెనివల్స్‌కు అనుమతి ఇవ్వడంపై తీర్మానం చేయడం జరిగింది. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన స్కానింగ్ సెంటర్లుపై నిఘా ఉంచి వారికి చట్టపరమైన శిక్షలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ చైతన్య, డాక్టర్ కోరాశ్రీ, డాక్టర్ అనూష, డాక్టర్ నరేందర్, డీపీఆర్‌వో శ్రీనివాస్ రావు, డిప్యూటీ డెమో ఫయాజ్ మొయుద్దీన్,నాగలక్ష్మి, బేబీ పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 – ప్రభాతవార్త:**



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సభ్యులు బుధవారం సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు అమలు తీరు తెన్నులపై పర్యవేక్షణ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన తీరుతెన్నులు గురించి హెచ్‌ఎం మేకల జోనయతిరాణి విశదీకరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి రాష్ట్ర మెంబర్ రవికుమార్, సెంటర్ ఫర్ స్క్వేర్ ఫౌండేషన్ మెంబర్ విశాల్ నాయుడు, కోఆర్డినేటర్లు మురళి, కారీక్, కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్, లక్ష్మీదేవిపల్లి మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, హైస్కూల్ హెచ్‌ఎం బాలాజీ, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌లు ఖాసీంపాషా,నాగేశ్వరరావులు,టీచర్లుఇన్నయ్య, తబుస్సుమ్ పాల్గొన్నారు.